నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శనివారం
30-3-2024
పేజీలు 13
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# విశాఖకు చేరుకున్న చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లు

## 31న ఇరు జట్ల మధ్య ఐపీఎల్ టీ 20 మ్యాచ్

## ఐపీఎల్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామన్న ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి



**విశాఖపట్నం, మార్చి 29, మేజర్‌న్యూస్ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో ఆడేందుకు చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ లు శుక్రవారం సాయంత్రం నగరానికి చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ విమానాశ్రయం నుంచి హెూటల్‌కు చేరుకున్నారు. ఈ రెండు టీంలలో స్టార్ బ్యాటర్లు ఉండడంతో వీరిని చూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు విమా నాశ్రయంలో చుట్టుముట్టారు. కానీ భద్రతా దళాలు అభిమానుల ఆశలపై నీళ్లు చల్లారు. అయితే మ్యాచ్ నిర్వహణకు సంబంధించి బీసీ సీఐ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు ఏసీఏ కార్యదర్శి మిగతా 2లో

# లైంగిక వేధింపులు తాళలేక విద్యార్థి ఆత్మహత్య!



**విశాఖపట్నం, మార్చి 29, మేజర్‌న్యూస్ :** పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. విశాఖ శివారులోని కొమ్మాది లో ఓ విద్యార్థినిపై దారుణ లైంగిక వేధింపుల సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. లైంగిక వేధింపులు తాళలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన శుక్రవారం స్థానికంగా సంచలనం రేపింది. ఇటీవల కాలంలో వరుసగా విశాఖ మధురవాడలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థినీ విద్యార్థుల ఆత్మ హత్యలు,అత్యాచారాల సంఘ టనలు నిత్య కృత్యంగా మారాయి. ఒక విద్యార్థిని పై పిటి మాస్టర్ మిగతా 2లో

# ఎట్టకేలకు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రకటన

## -విజయనగరం పార్లమెంట్ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు-భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు-చీపురుపల్లి నుంచి కళా వెంకటరావు

## -పాడేరు నుంచి కె.వెంకట రమేష్‌నాయుడు-ఇన్నాళ్లు ఉత్కంఠకు ఎట్టకేలకు తెర



**ఉత్తరాంధ్ర ప్రతినిధి, మార్చి 29, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాలో కొన్ని నియోజకవర్గాలకు ఎంపీ, ఎమ్మెల్యేలను టీడీపీ అధి ష్టా నం ప్రకటించింది. శుక్రవారం విడుదల చేసిన నాల్గో జాబితాలో పలువురి అభ్యర్థులను ప్రకటించింది. విశాఖపట్నం జిల్లాలోని భీమిలి అసెంబ్లీకి మాజీ మంత్రి గంటా శ్రీనివా సరావును, అల్లూరి జిల్లా పాడేరుకు కె.వెంకట రమేష్‌నా యుడును, విజయనగరం జిల్లాలోని విజయనగరం పార్లమెంట్ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడును, చీపురు పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కళా వెంక టరావు పేర్లను పార్టీ అధిష్టానం ప్రకటించింది. కాగా, గంటా శ్రీనివాసరావును చీపురుపల్లి నుంచి పోటీచేయాలని టీడీపీ అధినేత చం ద్రబాబు నాయుడు ఆదేశించి నప్ప టికీ.. ఆయన మాత్రం భీమిలి నుంచే పోటీచేస్తా నంటూ భీష్మిం చారు. దీంతో కొంత ఉత్కంఠకు దారితీ సింది. ఎట్టకేలకు గంటాను భీమిలికి చంద్రబాబు నాయుడు ఓకే చేశారు. ఇదిలా వుండగా.. ఒకానొక దశలో విజయనగరం పార్లమెంట్ ను భారతీయ జనతా పార్టీకి కేటాయించినట్లు ప్రచారం జరిగింది. బి.జె.పి.నుంచి కాశీ విశ్వనాథరాజు, పి.వి.ఎన్. మాధవ్, జి.వి.ఎల్ మిగతా 2లో

# తెలుగు ప్రజల ఆత్మగౌరవమే.. పార్టీకి ఊపిరి

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

## పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల కు సన్మానం

## కార్యకర్తల నీడను కూడా ఎవరు తాకలేరు... బోనాల విజయ్ చంద్ర




**పార్వతీపురం రూరల్, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం, విశ్వాసం, నమ్మకం, అంకితభావం అనే పునాదులపై ఏర్పడిన తెలుగు దేశం పార్టీని ఏ ఒక్కరు భూస్థాపితం చేయలేరని... నాడు అన్న ఎన్టీఆర్ ఏ సిద్ధాంతాలతో పార్టీని స్థాపించి విజయ బావుటాను ఎగురవేసి తెలుగు మిగతా 2లో

# గంటా శిబిరంలో ఆనంద హేల

## భీమిలి కార్యాలయంలో టపాసుల గోల

## ఎంవీపీ ఇంట్లో కార్యకర్తల కేరింతలు



2లో

# నేను నాన్ లోకలే... కానీ సాధిస్తాను..

## కేంద్రాన్ని ప్రశ్నిస్తా...కావల్సింది సాధిస్తా

## మీలా జగన్కు ఊడిగం చేయను

## జగన్ దోచుకొని దాచుకున్న వన్నీ తిరిగి వెనక్కి రప్పించి ప్రజలకి ఇచ్చేస్తాం

## - కూటమి ఎంపి అభ్యర్థి సీ ఎం రమేష్



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: ప్రజా ప్రతినిధి లోకల్, నాన్ లోకల్ అనేది కాదు, సాధించగలిగే సత్తా ఉండాలి అని, 22 మంది మీ ఎంపిలు జగన్కు ఊడిగం చేయడం తప్ప ఏమి అభివృద్ధి చేసారని ఉమ్మడి అనకాపల్లి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ ప్రశ్నించారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయుల కలయిక, పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పొత్తులో భాగంగా భారతీయ జనతా పార్టీ నన్ను అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా నియమించిందని, అనకాపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనకాపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమస్యలను గుర్తించామని, అనకాపల్లిలో యువత ఎక్కువగా ఉన్నారని కానీ పరిశ్రమలు రావడం లేదని అధికారంలోకి వేస్తే నేను తీసుకొస్తాను అని అన్నారు. యువతకు ఉద్యోగాలు వస్తే కుటుంబాలు బాగుంటాయని, తద్వారా అందరూ ఆర్థికంగా బాగుంటారని అన్నారు. జగన్ లాగా అప్పులు చేసి కాకుండా సొంతంగానే సంక్షేమ పథకాలు తీసుకువస్తాం అని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అక్కడే నిలిచిపోయిందని, పూర్తి చేస్తామన్నారు. ఇరిగేషన్ పనులు ముందుకు సాగడం లేదు, అధికారపార్టీ మిగతా 3లో

# దాసన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వండి

## -జగనన్న సంక్షేమ పాలనకు పట్టంగట్టండి

## -పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ

## - యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ

**నరసన్నపేట మార్చి 29 మేజర్‌న్యూస్ :** నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రజా సేవకై పరితపిస్తూ మీ అందరి ఆదరాభిమానాలు చూరగొన్న ధర్మాన కృష్ణ దాస్ (దాసన్న)ను రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దాసన్న కుటుంబ సభ్యులు పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ , యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు . శుక్రవారం ఉదయం నరసన్నపేట మండలం తామరపల్లి, జమ్ము పంచాయతీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా



మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన ఒక స్వర్ణయోగమని.. ఈ పాలనలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి మేలు జరిగిందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం యజ్ఞం చేస్తున్న జగనన్నకు ప్రజలందరూ అండగా నిలవాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ మిగతా 2లో

## ఎట్టకేలకు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రకటన

మొదటిపేజీ తరువాయి

నరసింగరావు పేర్లు వినిపించాయి. భారతీయ జనతా పార్టీ ఆరు పార్లమెంట్ అభ్యర్థులను ప్రకటించిన జాబితాలో విజయనగరం లేదు. దీంతో మరల విజయనగరం పార్లమెంట్ ను తెలుగుదేశం పార్టీకి కేటాయించారు.తెలుగుదేశం పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే అనే విషయంపై చర్చ జరిగింది. పార్లమెంట్ అభ్యర్థిగా కళా వెంకటరావు పేరు ప్రచారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గురు పేర్ల ను మీసాల గీత, కంది చంద్ర శేఖర్, కలిశెట్టి అప్పల నాయుడు ల పేర్ల తో సర్వే చేపట్టారు.

## విశాఖకు చేరుకున్న చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లు

మొదటిపేజీ తరువాయి

ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. విశాఖలో డాక్టర్ వైయస్సార్ ఎసిఏ వీడిసిఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 31న ఢిల్లీ క్యాపిటల్స్ - చెన్నై సూపర్ కింగ్స్, ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్--కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ దృష్ట్యా శుక్రవారం స్టేడియంలో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసు అధికారుల సహకారంతో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఏసీఏ అధ్యక్షులు శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో నాలుగేళ్లలో మ్యాచ్‌ల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో అద్భుత విజయాలు సాధించడం వల్లే విశాఖకు ఐపీఎల్ మ్యాచ్‌లను కేటాయించారని పేర్కొన్నారు. విశాఖ ప్రత్యేకమైన ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్ల ద్వారా ఇనుమడింప చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీసీఐ ర్యాంకింగ్స్ నివేదికలో ఇక్కడ మ్యాచులు ఆడిన క్రికెటర్లు ఇచ్చిన నివేదిక ప్రకారం బీసీసీఐ ఏసీఏకు అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. ఏసీఏ ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులు క్రీడాకారులకు మ్యాచ్ నిర్వహణ సిబ్బందికి అందించడంలో మంచి ప్రశంసలు అందాయని పేర్కొన్నారు

## లైంగిక వేధింపులు తాళలేక విద్యార్థి

మొదటిపేజీ తరువాయి

అత్యాచారం సంఘటన మరవక ముందే తాజాగా మరో సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. తాజాగా మధురవాడలోని ఒక విద్యా సంస్థలో దారుణ లైంగిక వేధింపుల సంఘటన మళ్లీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. తీవ్ర లైంగిక వేధింపుల సంఘటనతో తన కుటుంబానికి చెడ్డ పేరు రాకూడదన్న ఉద్దేశ్యంతో ఓ అమాయక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని ఆ కుటుంబానికి పుట్టెడు దుంఖాన్ని మిగిల్చింది. ఆమె ఆత్మహత్య చేసుకుంటూ ముందుగా వాట్సప్ చాటింగ్ ద్వారా సూసైడ్ నోట్ రాసింది. తనకు జరిగిన లైంగిక వేధింపుల సంఘటనలో తాను చదువుకుంటున్న కాలేజీలో విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఫ్యాకల్టీ విద్యార్థులతో చేతులు కలిపి లైంగిక వేధింపులకు పాల్పడి నట్లు పేర్కొంది. తనలాగే అనేక మంది మహిళా విద్యార్థులు లైంగిక వేధింపులకు నిత్యం బలి అవు తున్నారని వివరించింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే రహస్యంగా తీసిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో పెట్టి కుటుంబ పరువును బజారు కీడుస్తామని బెదిరించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆత్మ హత్య చేసుకున్న బాధిత విద్యార్థిని సూసైడ్ నోట్ లో పేర్కొంది. ఈ ఘటన ఒక్కసారిగా వెలుగు చూడడంతో విద్యార్థులు తల్లి దండ్రులు భయాందోళనకు గురయ్యారు. పాఠాలు నేర్పించాల్సిన అధ్యాపకులే ఈ వేధింపులకు పాల్పడడంపై అంతా మండిపడుతున్నారు. మృతురాలు తనకు జరిగిన బాధ ను తన తల్లిదండ్రులకు వాట్సప్ ద్వారా మెసేజ్ పంపించి శుక్రవారం తెల్లవారుజామున కళాశాల బిల్డింగ్ పైనుంచి దూకి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతురాలు తల్లిదండ్రులు తన కుమార్తె ను దారుణంగా కళాశాల యాజమాన్యమే హత్య చేశారని ఆరోపణ చేస్తున్నారు. దీనిపై పీఎం పాలెం సిఐ రామకృష్ణ దర్యాప్తు వేగవంతం చేసారు. యాజమాన్యం పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా మృతురాలి మొబైల్ సీజ్ చేసి డేటా స్వీకరించినట్లు తెలుస్తోంది. మృతురాలు కాల్ డేటా వస్తే అసలు కథ ఏంటి అనేది తెలియాల్సి ఉంది.

విద్యార్థి మృతి పై మహిళ సంఘాలు ధ్వజం

మహిళలు,విద్యార్థిని చిన్నారులపై అఘాయిత్యాలు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించ కూడదని వారిని కఠినంగా శిక్షించాలని పలు మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ బాధితులకు న్యాయం జరగడంలేదని వాపోతున్నారు విశాఖలోనే ఈ తరహా ఘటనలు అనేకం చోటు చేసు కుంటున్నాయని చెబుతున్నారు. కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినప్పటికీ వారిలో మార్పు రావడం లేదని అంటున్నారు. చిన్నారులపై, మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహ రించాలని సూచిస్తున్నారు. విద్యార్థిని లైంగిక వేధింపులు ఘటన దారుణమని వెంటనే కళాశాల యాజమాన్యం ను అరెస్టు చేయాలని పీఎంపాలెం పోలీసులను కోరారు మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళ పై లైంగిక దాడులు జరగకుండా అడ్డు కునేందుకు కఠినమైన చట్టాలను శిక్షలను తీసుకు రావాలని కోరు తున్నారు.

# దాసన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

జగనన్న ప్రభుత్వాన్నీ తెప్పించుకోవాలని మీరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తామరపల్లి జమ్మూ పంచాయతీల్లో జరిగిన ప్రచారంలో ప్రజలందరూ పూల వర్షం కురిపించారు. నుదుట కుంకుమ తిలకాలు, కర్పూర హారతులు పట్టి జగన్ ప్రభుత్వానికి జై కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, సుడా చైర్మ్‌న్‌ప్రతినిధి కోరాడ చంద్రభూషణ గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ ప్రతినిధి రాజాపు అప్పన్న, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రౌతు శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు లుకలాపు రవి కుమార్, ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు,

జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, పాగోటి భరద్వాజ్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబ్జీ అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు కనపల అరవింద్, తోట భార్గవ్ స్థానిక సర్పంచ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాన గోవిందరాజులు, ముచ్చా గణేష్, కోల గణేష్, ఇసా మోహన్ తో పాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవమే.. పార్టీకి ఊపిరి

మొదటిపేజీ తరువాయి

ప్రజల సత్తాను చూపించారు.. నేడు చంద్రబాబు నాయుడు అదే సిద్ధాంతాలతో పార్టీను ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకువెళ్లారని స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాలు విజయ్ చంద్ర అన్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్ల గల ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా 42వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా తో పాటు జనసేన భాజపా పార్టీలకు చెందిన ప్రధాన నాయకులు ఆవిర్భావ సభలో పాల్గొని ప్రసంగించారు. తొలుత భాజాపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివా సరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి పూర్వం నుంచి సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రాణాల సైతం పణంగా పెట్టడం ఆనవైత్యగా వస్తుందని ఏ విషయంలో కూడా నాయకుల్ని గాని కార్యకర్తలు గాని మభ్యపెట్టి ఎవరు మోసం చేయలేరని అన్నారు. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న నాయకుల నుంచి కార్యకర్తలు ఆత్మ ధైర్యం కోల్పోలేదని అదే పార్టీ లో నేటికీ కొనసాగుతుందన్నారు. అనంతరం జనసేన నాయకుడు ఆదాడ మోహన్ మాట్లాడుతూ నాడు తెలుగోడి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటి చెప్పాలన్న సంకల్పంతో ఎన్టీరామారావు పార్టీని స్థాపిస్తే అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రపంచానికి తెలుగుదేశం యొక్క పాలనను చూపించిన ఘనత చంద్రబాబు నాయుడుదని కొనియాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తన ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తను కోరారు. అనంతరం తెదేప నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ పాలన మూలంగా పార్టీ నాయకులనుంచి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడ్డారని, వాటన్నిటిని జీర్ణించుకునే శక్తి కేవలం పసుపు జెండాలోని దాగి ఉందని ధైర్యాన్ని నింపారు. రానున్న 50 రోజులు అహర్నిశలు శ్రమిస్తే పార్టీతో పాటు ప్రతి నాయకుడికి కార్యకర్తకి మంచి రోజులు వస్తాయని తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలేసి జోహార్లు అర్పించి, పూర్వం నుంచి పార్టీని నమ్ముకొని సేవలు అందించిన నాయకులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ,జనసేన ,భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటా శిబిరంలో ఆనంద హేల

విశాఖపట్నం, మార్చి 29, మేజర్‌న్యూస్ :ఊహించినట్టే భీమిలి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బరిలో దిగనున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఊహాగానాలకు శుక్రవారం వెలువడిన ప్రకటనతో తెరపడింది. భీమిలి గంటాకేనని గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కేడర్‌లో నిరుత్సాహం ఆవహించింది. కానీ శుక్రవారం మాత్రం అధికారిక ప్రకటనతో గంటా శిబిరంలో ఆనందోత్సవ కేరింతలతో ఎంవీపీలోని ఆయన ఇల్లు..భీమిలిలోని ఆయన కార్యాలయం కూడా సందడిగా మారింది. పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు..గంటా అనుచరులు భీమిలి చేరుకుని బాణా సంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. గంటాతో పాటు చీపురుపల్లి నియోజక వర్గానికి కళా వెంకట్రావు...ఉమ్మడి విశాఖ జిల్లాలోని పాడేరు అసెంబ్లీ నియోజక వర్గానికి కిల్లు వెంకట రమేష్ నాయుడును తాజాగా ప్రకటించారు. గంటా శ్రీనివాసరావును మొదటి నుంచీ చీపురుపల్లి వెళ్లాల్సిందిగా అధిష్టానం పలు మార్లు ఒత్తిడి చేసినా అందుకు గంటా ఏకొసానా అంగీకరించలేదు. అలాగే కళా వెంకట్రావుకు కూడా సీటు ఎక్కడా కేటాయించకుండా అధిష్టానం ఇద్దరి మధ్యా దోబూచులాడింది. ఎట్టకేలకు కళా వెంకట్రావు చీపురుపల్లి వెళ్లేందుకు అంగీకరించడంతో భీమిలి గంటాను వరించినట్టు చెబుతున్నారు. మరో పక్క విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న శ్రీభరత్ కూడా భీమిలిలో గంటా ఉంటే తనకు ప్లస్ అవుతుందని లాబీయింగ్ చేయడంతో గంటా సీటు ఖాయమైపోయింది. ఈ విషయం గంటా అనుచరులకు ముందుగానే తెలిసిపోయింది. అందుకే గంటా ముందుగానే కార్యాలయాన్ని సిద్ధం చేసుకున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# భీమిలిలో హోరెత్తిన అవంతి ఎన్నికల ప్రచారం



భీమునిపట్నం రూరల్, మార్చి 29, మేజర్ న్యూస్ : భీమిలి మండలం ప్రచారం లో దూసుకుపోతున్న అవంతి కి అడుగడుగునా బ్రహ్మరథం పెట్టిన ప్రజలు. 12 వ రోజు భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం రిగింది.భీమిలి మండలం రేఖవాని పాలెం - మూలకుద్దు లో జరిగిన ఎన్నికల ప్రచారం లో గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను గెలిపించాలని ప్రచారం చేసిన భీమిలి వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు.ప్రచారం కి విచ్చేసిన అవంతి గారికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టగా నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ తో సాదర స్వాగతం పలకడం జరిగింది.ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను యంయల్ఏ గా బొత్సా ఝాన్సీ ని పార్లమెంట్ సభ్యురాలు గా గెలిపించడానికి మీరు సిద్ధమా అని అవంతి ప్రజలను అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ నినాదాలతో హెూరెత్తించారు.అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలి లో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీ గా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మద్య ఉండి వారి కి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని, ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని,చాలా మంది భీమిలి లో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియా లో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు. గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది.ఇదే భీమిలి నియోజకవర్గం లో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలు ను చాలా వరకూ పరిష్కారం చేయడం జరిగింది అని,ఈ 5ఏళ్ళ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోడ్పాటు తో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని,గత ప్రభుత్వాలు పాలనలో సం కి ఒక నియోజకవర్గం కి కేవలం 4 కోట్లు మాత్రమే నిదులు మంజూరు చెసే పరిస్థితి ఉండేదని,వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూ మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరితలో ఇదే ప్రపథమం అని, జీవియంసి మధురవాడ జోన్ లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది

# నేను నాన్ లోకలే... కానీ సాధిస్తాను..

**మొదటిపేజీ తరువాయి**

గ్రోయిన్లు జోలికి వెళ్లలేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో నిలిచిపోయిన సుగర్ ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభిస్తామని, చెరుకు రైతులను ఆదుకుంటామని, మద్దతు ధర కల్పిస్తామని అన్నారు. రిజర్వాయర్లను పునరుద్ధరించి సాగునీరు అందజేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నిజంగా దేముళ్ళేనని, రోడ్డులు ఇంత దోర్భాగ్యంగా ఉన్నా ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని అన్నారు. ఆరులైన్ల రహదారి నిర్మాణం నిలిచిపోయిందని, తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. జిల్లాలో ఒక స్కిల్ డవలప్మెంట్ ఏర్పాటు చేస్తామని, సెజ్ లలో స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చేస్తాం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం మాత్రమే ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు అని, లోకల్ నాన్ లోకల్ అనేది కాదు అని అభివృద్ధి నా వల్ల అవుతుంది అని అన్నారు. కేంద్రంలో కావలసిన వాటిని నేను సాధించగలనని, 22 మంది ఎంపిలు జగన్కు ఊడిగం చేశారని, ఎం అభివృద్ధి చేసారో చెప్పాలని అన్నారు. ఇక్కడి పంచాయతీ శాఖ మంత్రి బూడి పంచాయతీ నిధులు మళ్లించినప్పుడు ఏం చేస్తున్నారని, మీ పార్టీ నాయకులంతా సుబ్బారెడ్డి, విజయ సాయి రెడ్డిలకు ఊడిగం చేయడానికే ఉండిపోయారు అని అన్నారు.బానిసలు గానే తప్పా అభివృద్ధి ఏమి చేయలేదని, నేరుగా కేంద్రం ముందు కూర్చుని అడగగలిగే దమ్ము నాకు ఉందని అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం 15 రోజులు నిరాహార దీక్ష చేశాను అన్నారు. మైన్స్ తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్ అభివృద్ధి చేస్తాను అని, ఉద్యోగాలు కల్పిస్తాను అని అన్నారు. రాష్ట్రాన్ని మరోసారి దోచుకోవడానికి జగన్ చూస్తున్నాడని, ఆయనను దించాలని ప్రజలు చూస్తున్నారని, దోచుకొని దాచుకున్నదంతా తీసుకువచ్చి ప్రజలకు పంచి పెడతామని అన్నారు. మరోసారి ప్రధానిగా మోడీ కావడం ఖాయమని, చిరంజీవికి పద్మ విభూషణ్ ఇచ్చిన ఘనత బీజేపీకి, నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు. నిత్యం మీకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంటానని, ఎన్ టీ అర్ కు భారత రత్న ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముందుగా నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన పాత్రుడు మాట్లాడుతూ టీడీపి అవిర్భావ దినోత్సవం రోజున అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా సీఎం రమేష్ ఈ ప్రాంత ప్రజలకు పరిచయ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. యుద్ధం మొదలైందని, అందరూ రెడీగా ఉండాలని అన్నారు. ఏం పీకారని బస్సు యాత్ర చేస్తారని, తల్లిని చెల్లిని తరిమేసి, రాష్ట్రానికి రాజధాని లేదు అయినా సిగ్గు పడాల్సిన అవసరం లేదా? అని మండి పడ్డారు. సీపీఎస్ చేస్తాను అన్నారు చేశారా ? మద్యం నిదేషం అన్నారు చేశారా? అని ప్రశ్నించారు. 60 లక్షల మంది ఉద్యోగస్తులు ఓటు వెయ్యరని, రాష్ట్రంలో మొదట పెన్షన్ ఇచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. జగన్ను రాజకీయ సమాధి చేయడం కోసమే ఉమ్మడిగా పోటీ చేస్తున్నామన్నారు. కాబోయే ప్రధాని మోడీ అని, కేంద్ర సహకారం తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రాన్ని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం రమేష్ అని అన్నారు. అనంతరం అనకాపల్లి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల అభ్యర్థులు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎల్ మాధవ్, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి పైల ప్రసాద్, బుద్ధ నాగ జగదీష్, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ళ సురేంద్ర, బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, గవిరెడ్డి రామానాయుడు, ఈర్లే శ్రీరామ్మూర్తి, టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భారీగా రాలీ...

విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి అనకాపల్లి సభ ప్రాంగణానికి విచ్చేసిన సీఎం రమేష్ కు అనకాపల్లిలో భారీగా స్వాగతం లభించింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అలాగే లంకెలపాలెం నుంచి అనకాపల్లి వరకు బైకులు, కార్లతో భారీగా రాలీ నిర్వహించారు. అనంతరం కుంచా వారి గౌరీ పరమేశ్వరులు, వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## ఆపస్ సంఘాన్ని బలోపేతం చేయడానికి
# విరివిగా సభ్యత్వాలను సేకరించాలి.




పద్మనాభం, మార్చి29,మేజర్ న్యూస్: విశాఖపట్నం జిల్లాలలో ఆపస్ ఉపాధ్యాయ సంఘాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయల నుండి విరివిగా సభ్యత్వాలను సేకరించాలని ఆపస్ రాష్ట్ర కార్యదర్శి ఈ.రామునాయుడు అన్నారు. శుక్రవారం పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఆపస్ అధ్యక్షుడు అవనాపు అరుణకుమార్ ఆధ్వర్యంలో ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ గతంలో సి.పి ఎస్.రద్దుకోరతూ చేసిన కార్యక్రమాలలో ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం జి.ఒ. విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు.అలాగే గతంలో ఇచ్చిన హామీల ప్రకారం పెండింగ్ బకాయలను చెల్లించాలని కోరారు. అయితే సంఘ నిబంధనల ప్రకారం పిల్లల విద్యాభివృద్ధికి, సమాజసేవకు,ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ గౌరవ అధ్యక్షుడు కాళ్ల గోపినాద్, మండల అధ్యక్షుడు కె.మురళి, రాష్ట్ర కోశాదికారి విశ్వనాదం, సభ్యులు సన్యాసినాయుడు, అరుణకుమార్,నారాయణరావు, పాల్గొన్నారు

## ఆర్సిఎమ్ చర్చ్ వారు శిలువ మార్గం ప్రదర్శన



భీమునిపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ : ఆర్. సి. ఎమ్. చర్చ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం ) సందర్భంగా లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువ పై మరణించడం వంటి శ్రమ పాట్లు శిలువ మార్గం ప్రదర్శన భీమిలి పుర వీధుల్లో నిర్వహించారు. భీమిలి, తగరపువలస, పోల్లిపల్లి, ఆనందపురం నుంచి వచ్చిన రోమన్ కేథలిక్ సేవకులు ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు. ఈ కార్యక్రమం లో భీమిలి ఆర్. సి. ఎమ్. చర్చ్ రెవ. ఎఫ్. ఆర్. ఆర్ఫోనస్, పరంజ్యోతి పాలుగోన్నారు.

## సీఎం రమేష్ కు స్వాగతం
## పలకడానికి తరలివెళ్లిన టిడిపి నాయకులు



పాయకరావుపేట మార్చి 29 మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు స్వాగతం పలకడానికి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో అనకాపల్లి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పల్లా విలియ కేరి,మల్లపురెడ్డి రమాకుమారి,కంకిపాటి వెంకటేశ్వరరావు,గిరిధర్, చింతకాయల రాంబాబు, గుల్లా నాగరాజు,వేములపూడి అప్పారావు,అది,చిరుకూరి పేర్రాజు,ముంజులూరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం
# ఎన్డిఎఅభ్యర్థిగా ఖరారు



భీమునిపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ : భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థిగా ఖరారు అయిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావుని బీజేపీ భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి కలిసి వారి యొక్క విజయాన్ని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ భారీ మెజారిటీతో గెలిపించడానికి భీమిలి బీజేపీ అన్ని విధాలా కృషి చేస్తుందని చెప్పడం జరిగింది, అలాగే త్వరలోనే భీమిలి బీజేపీ కార్యాలయంలో నాయకులతో ఏర్పాటు చేయబోయే పరిచయ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది, అందుకు ఆయన సమయం చూసుకొని వస్తున్నానని సానుకూలంగా స్పందించడం జరిగింది.

## శపాత్రునిపాలెం పోలీస్ చెక్ పోస్ట్ను
# ఆకస్మిక తనిఖీ చేసినజిల్లా ఎస్పీ



పరవాడ మార్చి 29, మేజర్ న్యూస్:సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబంధించి దేశపాత్రునిపాలెం వద్ద ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మురళీకృష్ణ శుక్రవారం ఆకస్మిక%శీ%గా తనిఖీ చేసారు.విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది, కేంద్ర పోలీస్ దళాలు సంయుక్తంగా వాహన తనిఖీలు విస్తృతం చేయాలని, డబ్బు, మద్యం, నాటు సారా, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు మరియు ఉచిత కానుకలు పంపిణీ నిరోధించేందుకు పటిష్ట తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట స్థానిక సీఐ బాల సూర్యరావు ఉన్నారు.

## లోకాల, నాన్ లోకల్ కాదు, పనిచేయగ సమర్థుడు
## బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ని గెలిపించాలి



చోడవరం, మార్చి 29 ,మేజర్ న్యూస్ – ప్రతిపక్ష వైసిపి నాయకులు కొందరు లోకల్, నాన్ లోకల్ అంశాన్ని తెరపైకి తీసుకు వస్తున్నారని మనం చూడాల్సింది లోకల్ నాన్ లోకల్ కాదని, పనిచేయగల సమర్ధుడు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి, మన పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ని గెలిపించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు పిలుపునిచ్చారు.బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మొదటిసారిగా అనకాపల్లి వస్తున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులతో టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కె ఎస్ ఎన్ మాట్లాడుతూ కేంద్రం నుంచి నిధులు తేవాలన్న, మన ప్రాంత అభివృద్ధి చెందాలన్నా, ఢిల్లీ స్థాయిలో ఉన్న పెద్దలతో మంచి పరిచయాలు ఉన్న వ్యక్తి సీఎం రమేష్ అని, ఇటువంటి వ్యక్తిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం సీఎం రమేష్ కు స్వాగతం పలికేందుకు భారీగా బైక్ ర్యాలీతో చోడవరం నుండి అనకాపల్లి కి టిడిపి నాయకులుతోకలసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బత్తుల తాతయ్య బాబు, గూనూరు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డెర నాగ గంగాధర్, పెదబాబు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, దొడ్డి కిషోర్, వేగి శ్రీనివాసరావు, లక్ష్మీపురం సత్య రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, ఏడువాక లక్ష్మణ్ కుమార్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు ,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## పోలీస్ భ్యారక్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సిన్హా



జి.మాడుగుల.మేజర్ న్యూస్ మార్చి 29.మండల కేంద్రంలో స్థానిక పోలిష్ స్టేషన్ అవరణలో నూతనంగా నిర్మించిన పోలిష్ భ్యారక్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం ప్రారంభించారు. పోలీసులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఇవి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. మొత్తం నాలుగు గదులలో కూడిన బ్యారాక్ కు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఏ ఎస్పీ దీరాజ్ , డి ఎస్పీ( సి ఆర్ పీ ఎఫ్) ఉదయ్ కుమార్, స్తానిక సీఐ రమేష్, ఎస్సై శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

17వ సూర్య
శ్రీకాకుళం

# టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీకి వణుకు

**- రాష్ట్ర పాలన గాడిన పడాలంటే కూటమి విజయం సాధించాలి**
**- వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు**
**- త్వరలోనే వైసీపీని ఇంటి పంపడం ఖాయం**

**శ్రీకాకుళం, మార్చి 29, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల నుంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని, బీసీల పక్షపాతిగా చంద్రబాబు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని బీసీ డిక్లరేషన్‌తో వైసీపీ నాయకుల వెన్నులో వణుకుపుట్టిందని టీడీపీ, జనసేన, బీజెపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని బలగలో ఆయా వార్డు ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై దాడులు చేసి సుమారు 300 మందికిపైగా బీసీల హత్యాకాండను వైసీపీ ప్రభుత్వం చేసిందన్నారు. బీసీ రక్షణగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చే దిశగా టీడీపీ కషి చేస్తుందని చెప్పారు. బీసీల సంక్షేమమే ధ్యే యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. బీసీ, ఎస్సీ, మైనారిటీ సంఘాలను వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను విడదీసి విధులు, నిధుల్లేని చైర్మన్లు ఇచ్చి సీఎం జగన్ పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. తమ హయాంలో ఆదరణ పథకం ద్వారా అనేక వృత్తి పరికరాలిచ్చి ఆర్థిక బలోపేతానికి కృషి చేశామన్నారు. చంద్రబాబు ప్రకటించిన తొలి విడత మేనిఫెస్టోతో వైసీపీ నాయకుల గుండెల్లో దడ మొదలైందన్నారు.



రైతులు, మహిళలు, యువతకు పెద్ద పీట వేసిన పథకాలు చూసి వెన్నుల్లో వణుకు మొదలైందన్నారు. వైసీపీ పాలనలో జనం విసిగిపోయారని, పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన సీఎం జగన్‌ని ఇంటికి పంపేరోజు తొందర్లోనే ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో గాడిలో పెట్టాలంటే సీఎంగా చంద్రబాబు రావాలని ప్రతి తెలుగోడు బలంగా కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బలగ వార్డు ఇంచార్జ్ రెడ్డి సూర్యనారాయణ,వార్డు ఇంచార్జ్ బుజ్జి,రెడ్డి గిరిజా శంకర్, దొండపాటి నవీన్ కుమార్, కోరాడ హరగోపాల్,తంగి నరసింగరావు, జనసేన అభ్యర్థి చిట్టి భాస్కరరావు, బీజేపీ అభ్యర్థి రావాద పురుషోత్తం, తంగి గణేష్,సాదు కోటేశ్వరరావు, సాదు పరమేశ్వర రావు,పార్టీ నాయకులు బలగలోని టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏ పి బీజేపీ ఇంచార్జి అరుణ్ సింగ్‌తో సిరిపురం భేటీ



**కొత్తూరు, మార్చి 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఇంచార్జి సీనియర్ నేత రాజ్యసభ సభ్యులు అరుణ్ సింగ్ తో పాతపట్నం బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు ఢిల్లీలో శుక్రవారం ఉదయం భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యటన ముగించుకొని ఢిల్లీ చేరిన అరుణ్ సింగ్‌ను ఢిల్లీ లో సిరిపురం భేటీ అయిన సిరిపురం స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఇటీవల బీజేపీలో చేరిన సిరిపురం గుజరాత్ లో పనిచేసిన సమయంలో ఢిల్లీ బీజేపీ పెద్దలతో ఉన్న తత్సంబంధాలు దృష్ట్యా సిరిపురం ఢిల్లీలో గత నాలుగు రోజులు మాకాం వేసి బీజేపీ పెద్దలను మర్యాదపూర్వకంగా కలుస్తున్నట్లు మీడియా ద్వారా సిరిపురం తెలియజేశారు. పాతపట్నం నియోజక వర్గంలో బీజేపీ ని బలోపేతం చేయడమే ప్రధానమని అందుకు జాతీయ నాయకత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందించాలని ఏపి ఇంచార్జి అరుణ్ సింగ్ ను సిరిపురం కోరారు. గ్రామ గ్రామానికి బీజేపీ విస్తరించాలని, కష్టపడి పనిచేసేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అరుణ్ సింగ్ చెప్పినట్లు సిరిపురం మీడియా కు వెల్లడించారు. సిరిపురం ప్రతిపాదనకు అరుణ్ సింగ్ అభినందించారు. ఈ భేటీ లో అరుణ్ సింగ్ తో పాటు ఉత్తరప్రదేశ్ బీజేపీ సీనియర్ నేత ప్రేమసాగర్ పటేల్ కూడా ఉన్నారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అగ్రనేతలను కలువనున్నట్లు సిరిపురం మీడియా కు ఫోన్ ద్వారా వెల్లడించారు.

# మద్దతు ఇవ్వండి అండగా ఉంటా

**జట్టు కలసి యూనియన్ సభ్యులతో బగ్గు**

**నరసన్నపేట, మార్చి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జట్టుకళాసి యూనియన్ ప్రతినిధులను జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి కలిసి, రాబోయే ఎన్నికలలో తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మద్దతు తెలియజేస్తున్న యూనియన్ ప్రతినిధులను సభ్యులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మీ సంపూర్ణ సహకారంతో నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికయ్యేందుకు అవకాశం రావడం జరిగిందని, మీరందరూ సంపూర్ణ మద్దతు తెలియజేసి తెలుగుదేశం పార్టీకి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగాయూనియన్ ప్రెసిడెంట్ జనార్దన్ మాట్లాడుతు బగ్గు రమణమూర్తి తెలుగుదేశం పార్టీ నుండి మూడవ సారి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు 42 ఏళ్ళు పార్టీలో కొనసాగుతు పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళుతున్న రమణమూర్తికు పూలమాలలు వేసి దృశాలువాతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలోపార్లమెంట్ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ బెవర రాము,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బైరి భాస్కర్ రావు, పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, వార్డు సభ్యులు బోయిన సతీష్, గోలివి రామారావు,పల్లి శంకర్రావు , రావాడ క్రిష్ణ ,యువత అధ్యక్షులు తంగి తరకేశ్వర్ రావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు వాడి ఆత్మగౌరవం టిడిపి

**మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగు వాడి ఆత్మ గౌరవానికి ప్రతీక అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని నింపి, బడుగు బలహీన వర్గాల ప్రజలపై ప్రభుత్వ బాధ్యతను తెలియజేస్తూ సంక్షేమ పాలనకు ఆజ్యం పోసిన దేశంలోనే ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అని బగ్గు రమణమూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నరసన్నపేట పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రమణ మూర్తి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నట సార్వభములు నందమూరి తారకరామారావు, మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కేకు కటింగ్ చేశి వేడుకలు నిర్వహించిన ఉమ్మడి టీడీపీ అభ్యర్థి, సీనియర్ నాయకులు బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు.

# తెలుగువారి ఆత్మగౌరవం తెలుగుదేశం

**- టీడీపీ ఆవిర్భావమే ఓ చారిత్రాత్మకం**
**- ఘనంగా టీడీపీ 42వ ఆవిర్భావ వేడుకలు**
**- టీడీపీ జెండాను ఆవిష్కరించిన టీడీపీ, జనసేన, బీజెపీ అభ్యర్థి గొండు శంకర్**

**శ్రీకాకుళం, మార్చి 29, మేజర్‌న్యూస్:** దేశ స్వాతంత్ర్యం అనంతరం అధికారాన్ని చేజిక్కించుకొని సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తున్న సమయంలో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు టీడీపీ ఆవిర్భవించిందని టీడీపీ, జనసేన, బీజెపీ అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో ముందుగా పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాల వారీగా ప్రాంతీయ పార్టీల ఆవశ్యకతను తెలియజేసి సుపరిపాలనకు నాంధి పలికిందని తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను అధికారంలో భాగస్వామ్యం చేయడమే కాక, యువకులను, మహిళలను, విద్యావంతులను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ ఎన్‌టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా ప్రజలకు నిరంతర సేవలు అందించేందుకు ట్రస్ట్‌ల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి నియంతృత్వ పాలన కొనసా గిస్తున్నారని, ప్రతిపక్షాలను శత్రువులగా చూస్తు కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఓ చారిత్రాత్మకమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని గొండు శంకర్ అన్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



17 సూర్య
పార్వతీపురం

# కొత్తపల్లి గీత కుల వివాదం నిలబడదు

**- గత ఎన్నికల నాటే ప్రభుత్వ యంత్రాంగం ఎస్టీగా నిర్ధారించింది**
**- బిజెపి మన్యం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**



**పార్వతీపురం, మార్చి 29, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకు పార్లమెంట్ స్థానం నుండి బిజెపి పార్టీ తరపున తెదేపా జనసేన మద్దతుతో పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత కుల ధ్రువీకరణ పట్ల పనిగట్టుకుని కొన్ని పక్షాలు తప్పులు ప్రచారాలను వెలుగులోకి తీసుకు వస్తున్నాయని అయితే సాంకేతిక పరంగా ఆమె కుల ధ్రువీకరణ పై అభ్యంతరాలు నిలబడే పరిస్థితి లేవని భాజపా మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. శుక్రవారం ఉదయం జిల్లా బిజెపి కార్యాలయంలో ఆ మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఎంపీ అభ్యర్థి కుల వివాదం పై స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. 2016 సంవత్సరంలో కొంతమంది ఆమె ఎస్టీ కాదంటూ అభ్యంతరాలు తెలుపుతూ ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వ అధికారుల ఆదేశాలతో అప్పటి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గ్రామ సభలను ఏర్పాటు చేసి ఇతరత్రా నిబంధనల మేరకు విచారణలు చేపట్టి కొత్తపల్లి గీత ఎస్టిగా ధ్రువీకరించి ముందుకు వెళ్లారని అన్నారు. కేవలం ఎన్నికల నాట పార్టీని అభ్యర్థులను అయోమయంలోకి నెట్టేందుకు పనికొట్టుకుని కొంతమంది దుష్ప్రచారాలకు ముందుకు పోతున్నారని భారతీయ జనతా పార్టీ ఆది నాయకత్వం కొత్తపల్లి గీత నమ్మిన తర్వాతే పూర్తి సమాచారంతో ఆమెకు ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చి ఉంటుంది తప్ప ఆశమాసిగా భాజపా అగ్రనాయకత్వం నిర్ణయాలు తీసుకోదని అన్నారు. ఆయనతోపాటు భాజపా నాయకులు అల్లూరి పేర్రాజు, కనకరాజు తదితరులు ఉన్నారు.

# రాజకీయం అపహాస్యంబినవ్వుకుంటున్న ప్రజ

**- రోజుకొక పార్టీ,పూటకొక మాట**
**- పార్వతీపురం నియోజకవర్గంలో మరింత దిగజారుడు తనం**



**పార్వతీపురం, మార్చి 29, మేజర్‌న్యూస్:** రాజకీయం, రాజకీయ విలువలు రోజురోజుకి అపహాస్యం పాలవుతున్నాయి. రోజుకొక పార్టీ పూటకు ఒక మాటలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల కప్పగింతులాటలు ఆడుతూ ముందుకు పోతుండడంతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఎవరు ఎప్పుడూ ఏ పార్టీల తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఓటర్ల వద్దకు వస్తున్నారో తెలియక సగటు ఓటరు అయోమయానికి లోనవుతున్నారు అంటే అతిశయోక్తి కాదు. ఎన్నికలవేళ కప్పగింతులాటలు ఆడుతుండడంతో రాజకీయమే సిగ్గు పడుతున్న పరిస్థితి తలెత్తింది. మాకు సిగ్గు ఎగ్గు లేవు అవేమీ పట్టించుకోబోమన్న తీరుతో నాయకులు దులిపేసుకోవడం చూస్తుంటే విచారించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికార వైకాపా, ప్రతిపక్ష తేదెపాలో శృతిమించి విస్తు గొల్పే సంఘటనలు చోటు చేసుకుంటుండడంతో రాజకీయ మేధావులు సైతం పరిస్థితిని ఊహించలేకపోతున్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో ఈ చేష్టలు మరింత విస్తు గొలిపి ప్రజలను నివ్వెర పరుస్తూ దిగజారుడుతనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయంటే ఆక్షేపించారు అవసరంలేదు. మొన్నటికి ఒకాయన మరెందుకు నేరుగా మాట్లాడదాం పోలా సత్యనారాయణ అధికార పార్టీ ఎమ్మెల్యేను కాదని తెలుగుదేశం పార్టీలోకి మారి నిండా రెండు నెలలు గడవక ముందే కాదన్నా ఆ ఎమ్మెల్యే చెంతకే చేరి నేను సైతం అంటున్నారు. నిన్నటికి నిన్న ఓ మాజీ కౌన్సిలర్ ప్రతినిధి గంటా శ్రీనివాసరావు తెదేపా నుండి ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా కొండము వేసుకొని జగన్ పనితీరు నచ్చిందని చెప్పుకొచ్చారు. ఇదంతా చెప్పిన వాళ్ళకి సిగ్గు లేకపోవచ్చు గాని వెన్నోలకి ఒళ్ళు చచ్చిపోతుందని మెజారిటీ వర్గాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అన్ని పార్టీల్లోనూ పనిచేసిన వర్గాల్లో వేరే వర్గాలకు చెందినవారు కొత్తగా కండువాలు కప్పుకొని కలరింగ్ ఇస్తుంటే ఇదేం చోద్యమ అంటూ పట్టణ ప్రజానికం ముక్కుని వేలేసుకుంటుండడం అందరికీ తెలిసిందే. ఎన్నికల దగ్గర పడటం మూలంగా నాయకులు హుందాగా ఉండి రాజకీయాలను నేర్పితే ఫలితాలు వస్తాయి తప్ప ఇలా కలబొల్లి కబుర్లతో నాటకీయ రాజకీయ రంగానికి రంగులు పూస్తే మాత్రం మరింత వెనకబడి పోతారని పార్వతిపురం రాజకీయం తెలిసిన పండితులు సలహా ఇస్తున్నారు మరి ఏ మేరకు నేతలు పరిస్థితిని గమనించి ముందుకు పోతారు లేదా మాకు ఏంటి సిగ్గు ఎగ్గు లేదంటూ కొనసాగిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రజల్లో పార్టీ ఉనికి సుస్థిరం

**- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల**
**- ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు**



**పార్వతిపురం, మార్చి 29, మేజర్‌న్యూస్:** ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి సుస్థిర స్థానం ఉందని, రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల్లో మాత్రం నమ్మకం విశ్వాసం కోల్పోలేదని అదే పార్టీ మునుగడకు కొండంత బలాన్ని ఇస్తుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల చర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. కురుపాం కోటలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ కార్యక్రమం శుక్రవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశానికి ప్రత్యేక గౌరవంతో పాటు ప్రజల్లో విశేష గుర్తింపు ఉందని అదే రానున్న ఎన్నికల్లో విజయానికి దోహదపడుతుందని ఆశాభ వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అన్నది తెలుగు ప్రజల ఆత్మగౌరవం నుంచి పుట్టిన పార్టీని ,తెలుగోడు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను కొని ఆడుకున్నారు. అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఎన్ని కుయత్తులు చేసి ప్రజల ను మభ్య పెట్టేందుకు డబ్బులు ఎదజలిన అంతిమ విజయం మాత్రం తేదేపాదే అని అన్నారు. విశ్వాసానికి నమ్మకానికి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని దీంట్లో గెలుపు ఎంతో కీలకమని రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు బాజపా జనసేన కూటమిల నాయకులు కూడా పాల్గొని ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు.

# ఉపాధి వేతనదారుల వేతనం పెంపు

**- ఇప్పటివరకు ఉన్న రోజువారి వేతనంకు అదనం**
**- 300 రూపాయలు మేర నిర్ణయించిన గరిష్ట వేతనం**



**గరుగుబిల్లి, మార్చి 29, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీస వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలుగా నిర్ణయించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గరిష్ట వేతనం 272 రూపాయలుగా అమలు చేస్తున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి మొదలయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి కనీస వేతనమును 300 రూపాయలు గరిష్ట వేతనం నిర్ణయి స్తూ జీవో జారీ చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం పనులుకు వెళుతుం టారు. ఉపాధి హామీ పథకము ద్వారా ఒక్కొక్క కుటుంబము ఏడాదికి గరిష్టముగా వంద రోజులు పాటు పనులు చేసుకునే వెసులు బాటు ఉన్న నేపథ్యంలో కేంద్రం ఈతాజా పెంపు నిర్ణయం పట్ల వేతనదారులు అదనపు లబ్ధిపొందే అవకాశం ఉంది. అదేవిధంగా మండలంలో దాదాపు పదివేలు జాబ్ కార్డులు ఉన్నాయని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ తెలిపారు.

**ఎంపీ అభ్యర్థి కొత్తపల్లిగీతను కలిసిన**

# టిడిపి నాయకులు సత్తిబాబు

**- ఎన్నికలుపై ఎంపీ అభ్యర్థి గీతతో చర్చించిన సత్తిబాబు**
**- గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీ అభ్యర్థికి తెలిపిన సత్తిబాబు**



**గరుగుబిల్లి, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ,భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల పొత్తులో భాగముగా అరకు పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించి తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ , జనసేన ఉమ్మడి అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ తరపున పోటీచేస్తున్న కొత్తపల్లి గీతను అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ ( సత్తిబాబు) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు అరకు పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కొత్తపల్లి గీతను విశాఖపట్నంలో కలిసిన అరకు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సత్తిబాబు త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కొద్దిసేపు చర్చించారు. అదేవిధంగా నాయకులు , కార్య కర్తలు ,అందరము కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈసంద ర్భంగా తెలియజేశారు. తెలుగు దేశం, జనసేన ,భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపుకోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉమ్మడి పార్టీలకు చెందిన వారు తన గెలుపునకు సహకరించాలని అరకు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత కోరారు. ఈకార్యక్రమంలో ద్వారపు రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 15 పాకలు దగ్ధం

### ఘటన స్థలాన్ని పరిశీలించిన మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ



చీడికాడ,మార్చి,29. మండల పరిధిలోని శిరిజాంలోని గొంపన కల్లాలు చెందిన రైతుల 15 పాకలు విద్యుత్ సర్క్యూట్‌తో దగ్ధం అయ్యాయి. పాకలలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. హుటాహుటినఘటన స్థలికి చేరుకున్న చోడవరం అగ్నిమాపక శకటం ,సిబ్బంది మంటలను అదుపు చేసారు. 55 బస్తాల ధాన్యం దగ్ధం అయ్యినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఘటన స్థలానికి మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ చేరుకొని భాదితులను పరామర్శించారు. జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుల తరఫున ఆమె అధికారులను కోరారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## టీడీపీ అధినేతకు రుణపడి ఉంటాం



పాడేరు, మార్చి 29,మేజర్ న్యూస్ :పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గౌరవనీయులు కిల్లు. రమేష్ నాయుడును ప్రకటించినందుకు మన ప్రియతమ నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి. యువ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు . తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కింజరాపు.అచ్చం నాయుడు కి పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సర్పంచులు. మాజీ ఎంపీటీసీ సభ్యులు హ ర్షం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అడపా నరసింహమూర్తి నాయుడు. సాగేనీ బొంజు పడాల్. సర్పంచ్ తమర్భ సూర్యకాంతం. మాజీ మండల అధ్యక్షులు ఉల్లి రామారావు. మాజీ సర్పంచ్ కిల్లు వెంకటరత్నం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివా సరావు. వార్డు మెంబర్ గేమ్మెలి బాలకృష్ణ. పిసా కమిటీ ఉపాధ్యక్షులు షోర్ద కొండబాబు. కార్యదర్శి ప్రేమ్ కుమార్. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు గారి ఆదేశాల మేరకు భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు అధ్యక్షతన భీమిలి నియోజకవర్గం సీనియర్ నాయకులు చిలక నర్సింగరావు చురకల రమణ తదితర నాయకులచే తెలు గుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ బిరుదాంకితులు మాజీ ముఖ్య మంత్రివర్యులు శ్రీ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలవేసి కేక్ కట్ చేసుకుని స్వీట్స్ పంచి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది

# అమర్ మన మనిషే..ఆయన్ను గెలిపిద్దాం

### గాజువాకలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఎన్నికల ప్రచారం-హాజరైన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



విశాఖపట్నం: మన గాజువాక ప్రా%శీ%తంలోనే పుట్టి, మన మధ్యే ఉంటున్న గుడివాడ అమర నాథ్ ను గెలిపించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. అమర్ కు మద్దతుగా ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆమె గడప గడపకు ప్రచారం చేపట్టారుమంత్రిగా కూడా వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన అమర్ ఈ ఐదేళ్లలో ఏం చేశారో అందరికీ తెలుసునని, జగనన్న సీఎంగా ఈ రాష్ట్రంలో ఏకకాలంలో అభివృద్ధి, సంక్షేమం చేపట్టారని ఆమె గుర్తు చేశారు. మరో విశాఖగా తయారవుతున్నా గాజువాక ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయాలంటే ఈ ఎన్నికల్లో మీ ఓటు గుడివాడ అమర్ కే వేయాలని విజ్ఞప్తి చేశారు. అమర్ తండ్రి, తాత కూడా మన ప్రాంతాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. గాజువాకలో అమర్ ను, ఏపీలో జగన్ ను మరోమారు గెలిపించి తీరాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ సందర్భంగా కోరారు

## డీజీపీ సిల్వర్ డిస్క్ అవార్డుకు ఎంపికైన... అల్లూరి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా



పాడేరు,మార్చి 29,మేజర్ న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా డీజీపీ సిల్వర్ డిస్క్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర డీజీపీ కె.రాజేంద్రనాథ్ రెడ్డి డీజీపీ సిల్వర్ డిస్క్ అవార్డును ప్రకటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా తరపున అవార్డుకు ఎంపికైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ను జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కళాకారులకు ఆహ్లాదం కల్గించడం ఆనందకరం: ఆడారి కిషోర్ కుమార్



విశాఖపట్నం, మార్చి 29, 2024 (డి ఎన్ ఎస్): సమాజానికి ఆనందం కల్గించే కళాకారులకు ఆహ్లాదం కల్గించడం మరింత ఆనందకరమని తెలుగుదేశం నేత ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. సత్ గీత సంస్థ నిర్వహణలో శు క్రవారం విశాఖలో కళాకారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నిత్యం సినిమా, బుల్లి తెర సహా వివిధ కళ వేదికలపై నాటక, నాటిక, హాస్య ప్రదర్శనలు చేస్తూ అందరి మన్ననలు అందుకునే కళాకారుల కోసం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్థానిక కళాకారులతో మాట్లాడి, నిత్యం ప్రజలకు ఆనందం కల్గించే కళాకారుల కళ్ళల్లో ఆనందాన్ని గమనించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగనుంది.

## భీమిలి టీడీపీ అభ్యర్థిగా గంటా ప్రకటనపై పద్మనాభంలో కార్యకర్తలు సంబరాలు



పద్మనాభం, మార్చి29,మేజర్ న్యూస్: భీమిలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా రాష్ట్ర అధిష్టానం గంటా శ్రీనివాసరావును ప్రకటించడంతో పద్మనాభం మండలంలో శు క్రవారం మండల తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పద్మనాభం జంక్షనులో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గంటా నాయకత్వం వర్ధిల్లాలి,టీడీపీ విజయం ఖాయమని తదితర నినాదాలు చేసారు. అనంతరం మందుగుండు సామాగ్రిని కాల్చారు. అధిష్టానం టిక్కెట్ ఇచ్చిన గంటాను గెలిపించడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉన్నారని సత్యనారాయణ అన్నారు. కార్యకర్తలు కోరిన నాయకుడు గంటాను తమకు అభ్యర్థిగా నియమించిన చంద్రబాబునాయుడుకి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అయినాడ గ్రామంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షరాలు కురిమిన లీలావతి ఆధ్వర్యంలో కూడా మహిళలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మజ్జి నందీష్, కార్యకర్తలు కాళ్ల శ్రీను, నల్లి గణేష్, సంగు శ్రీను పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న భరత్



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: స్థానిక జీవీఎంసీ 82 వ వార్డులో కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో అంజియ్య కాలనీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ శుక్రవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ముందుగా గాంధీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంజియ్య కాలనీలో ప్రజలు భరత్ కుమార్ కు పూల వర్షంతో అఖండ స్వాగతం పలికి అడుగడుగునా స్థానిక మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరింత అభివృద్ధి చేశారన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యదర్శి జాజుల రమేష్, ఆకుల సంతోష్, అల్లుమల్ల జయరాం, కోడూరు అప్పారావు, సంబారి అప్పారావు, అండి బోయిన మోహన్, బుద్ధ రాంబాబు, కోడూరు శ్రీను, నూతి తాతబాబు, ఏడవకల నూకమ్మ, మెల్లిపాకదుర్గ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధనబలమా..జనబలమా అనేది ప్రజలే నిర్ణయిస్తారు..

## (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సియం ముత్యాలనాయుడు చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ అధ్యక్షతన పార్టీ శ్రేణులతో పరిచయ వేదికగా ఆత్మీయ సమావేశం



రావికమతం, మార్చి,29. ఎంతటి వారినైనా మాయమాటలతో మహా కూటమి మభ్యపెడుతుందని, అందులో భాగంగానే ఎక్కడినుండో దిగుమతి చేసుకుని వచ్చి జిల్లాలో సియం రమేష్ ను మహాకూటమి నిలబెట్టిందని, వారికీ తగిన గుణపాఠం చెప్పాలని, వైసిపి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడుని, అలాగే తనని గెలిపించాలని తిరుమల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో రావికమతం మండల పార్టీ శ్రేణులను ఉద్దేశించి చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు మాట్లాడుతూ పెత్తందారుడికి పేదవాడికి జరిగే యుద్దానికి శ్రేణులు సిదంగా ఉండాలని, కూటమి ధన బలంతో సియం రమేష్ ను దిగుమతి చేసి బరిలో నిల్పిందని, జనబలం ముందు ధనబలం నిలబడదని, వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి అందించిన సంక్షేమాభివృద్ధి ప్రతి పేదవాడికి చేరువయ్యాయని, చేసిన మంచే కొలమానంగా ఎన్నికలకు సిద్ధం అవ్వాలని, ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులను మంజూరు చేయగా కొందరు ప్రతిపక్ష పార్టీ గుత్తేదారులు టెండరువేసి పనులు జరగకుండా అడ్డుపడుతు అభివృద్ధికి ఆటంకంగా తయారయ్యారని ఎద్దేవా చేసారు. తనను వార్డు స్థాయి నుండి ఇప్పటి వరకు ఆదరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీగా గెలిచిన ఎప్పటిలాగే నిరంతరం అందరిలో ఒక్కడిగా అందుబాటులో ఉంటానని జిల్లా వ్యాప్తంగా పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రావికమతం మండల, గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంటా కె భీమిలి టిక్కెట్ కార్యకర్తల హర్షం



ఆనందపురం మార్చి 29 మేజర్ న్యూస్ :భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్య అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావుకు టికెట్ ఖరారు చేయడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు భీమిలి శాసనసభ అభ్యర్థిని ప్రకటించడంతో ఆనందపురంలో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారుశుక్రవారం అనందపురం మండలం తర్లువాడలో శు భకార్యానికి హాజరైన గంటా శ్రీనివాసరావు టిక్కెట్ ఖరారు అయినట్లు తెలియడంతో అభిమానులు ఆనందపురం కూడలిలో గంటా శ్రీనివాసరావు గజమాలతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అభినందన తెలుపుతూ స్వాగతం పలికారు

## సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్నా వాలంటీర్లపై అక్కాసు తగదు

దేవరాపల్లి, మార్చి 29 మేజర్ న్యూస్ : వాలంటీర్లను చూస్తే చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడు తాయని, కాబట్టే వాలంటీర్లపై చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నేతలతో పాటు దత్తపుత్రుడి నోట్లో నుంచి కించపరిచే మాటలు వినపడుతున్నాయని, మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. మండలంలోని తారువలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని, తనకు అధికారం ఇస్తే వాలంటీర్ల వ్యవస్థ నడుం విరగ్గొడతానని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల కథ తేలుస్తాం అని బెదిరింపులకు దిగడం హాస్యాస్పదమని, విపక్షాలకు వాళ్ల జేబులు నిండడం లేదు కాబట్టే వారి కడుపులు మండుతున్నాయని విమర్శించారు. టీడీపీ వారి కడుపులు ఎందుకు మండుతున్నాయంటే..వారి జేబులు గతంలో మాదిరిగా నిండటం లేదు కాబట్టే మండుతున్నాయని, అందుకే వాలంటీర్లపై అక్కసు వెళ్లగక్కుతూ...నోటికొచ్చినట్లు మాట్లాడుతు వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చుతూ అత్యంత అవమానకరంగా మాట్లాడుతూ.. వాలంటీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయడం బాధాకరమని, వాలంటీర్లు రూ.5వేల రూపాయిల గౌరవ వేతనంతో సమాజంలో నిస్వార్థంగా సేవ చేస్తు కోవిడ్ మహమ్మారి టైంలో ఆ రోజు తెలుగుదేశం పార్టీ నేతలు వాళ్ల హాయిగా నిద్రపోతూ ఇళ్లకే పరిమితమైతే...ఇదే వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా గడప్ర గడపకూ సేవలందించిన విషయం గుర్తు చేసుకోవాలని తెలిపారు. అంత గొప్ప సేవచేసిన వీరిపై టీడీపీ నేతలు ఈ రకంగా మాట్లాడటం సిగ్గుచేటు అని ఆమె అసహనం వ్యక్తం చేశారు

## కొణతాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: స్థానిక బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో శు క్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనకాపల్లి కూటమి నుండి పోటీ చేసే ఎంపీ అభ్యర్థి, బిజెపి నేత సీఎం రమేష్ మొట్టమొదటిసారిగా అనకాపల్లి విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని రామకృష్ణ ప్రారంభించారు. సుమారు వెయ్యికి పైగా ద్విచక్ర వాహనాలతో ఈ ర్యాలీ సాగింది. రింగ్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయం నుండి గవరపాలెం గుండా నూకాంబిక ఆలయానికి చేరుకుంది. అనంతరం వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్దకు వెళ్లి అక్కడ నుండి నెహ్రూ చౌక్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా సమావేశ ప్రాంతానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొంతుని శ్రీనివాసరావు, మల్ల సురేంద్ర, కొరిబిల్లి పరి, ఎం సంతోష్, జనసేన టిడిపి బిజెపి పార్టీకి చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేను ప్రజా శాంతి పార్టీ లోనే వున్నాను

**బీ ఆర్ఎస్‌కి వెళ్ళ లేదు- నటుడు బాబూ మోహన్**



విశాఖ పట్నం:బాబూ మోహన్ కి బీ ఆర్ ఎస్ టికెట్ వచ్చింది పార్టీ మారి పోయారు అని శుక్రవారం ఉదయం నుంచి తప్పుడు వార్త ప్రచారంలో వుంది అని ప్రజా శాంతి పార్టీ నా యకుడు, వరంగల్ ఎం పి అభ్యర్థి , సినీ నటుడు బాబూ మోహన్ పేర్కొన్నారు. ఆయన ఆశిలా మెట్ట వద్ద గల డాక్టర్ కే ఏ పాల్ ఫంక్షన్ హాలులో శుక్ర వారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తానువరంగల్ ఎం పి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. తాను గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ మంత్రి గా సమర్థ వంతంగా పని చేశాను, ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా పని చేశాను అని గుర్తు చేశారు. బాబు మోహన్ తెల్లని కాగితం వంటి వాడు అని స్పష్టం చేశారు.ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ మాట్లాడుతూ,కే ఏ పాల్ అంటే మీకు ఎందుకు భయం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీకుటుంబ, కుల పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాము అని తెలిపారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పని చేస్తున్నా ము అని గుర్తు చేశారు.గెలుపు మనదే అని కోర్టుల్లో తేలింది అని స్పష్టం చేశారు.వరంగల్ ఎం పి గా బాబూ మోహన్, విశాఖ ఎం పి గా తనను గెలిపించాలని కే ఏ పాల్ కోరారు

## నర్సీపట్నంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



నర్సీపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ : నర్సీపట్నంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామారావుపేటలోని బెతెస్థా ప్రార్థన మందిరం, సిబిఎం కాంపౌండ్ లోని బాప్టిస్ట్ చర్చి, పెద్ద బొడ్డేపల్లిలోని ఆర్ సి ఎం చర్చి తదితర ప్రార్థనా మందిరాలలో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్ సి ఎం చర్చి ఫాదర్ శౌరిబాబు ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని తెరిసా కాలనీ నుండి ఇంద్ర కాలనీ వరకు ఏసుక్రీస్తు స్తుతి పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. బెతెస్థా ప్రార్థన మందిరంలో హెబ్రోను ప్రార్థన మందిరం ( హైదరాబాద్) పాస్టర్ దేవదాసు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసుక్రీస్తు సిలువపై ప్రాణాలను అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారని, లోకంలోని పాపులందరి కొరకు ఆయన ప్రాణం త్యాగం చేయడాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పండుగలా ఆచరిస్తారని తెలిపారు. ఏసుప్రభువు మానవజాతి పాప క్షమాపణ కోసం తన ప్రాణాలను అర్పించాడని బైబిల్ బోధిస్తుందన్నారు. అంతేకాక ఏసుక్రీస్తు బోధించినది మతం కాదని సమస్త మానవాళికి మేలు చేసే మార్గాన్ని ఆయన బోధించారని తెలిపారు. ఆయన సమాధి చేయబడి మూడవ దినాన తిరిగి లేచిన రోజున ఈస్టర్ పండుగ జరుపుకుంటారని పాస్టర్ దేవదాసు తెలిపారు. కార్యక్రమంలో బ్రదర్ నతానియేలు, బ్రదర్ ప్రసాద్, బ్రదర్ నోవాహు, బ్రదర్ డేవిడ్, బ్రదర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపి 42వ ఆవిర్భావ దినోత్సవం.



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అనకాపల్లి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి పట్టణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా మాజీ మంత్రి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణతో కలిసి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కు భారత రత్నా ఇవ్వాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, పోలారపు త్రినాధ్, సూరి సతీశ్ కుమార్, వేదుల బాలాజి, ఆకుల నానాజీ, వెంకట అప్పారావు, పీలా లోకేష్, శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఐ అప్పలరాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



పాయకరావుపేట మార్చి 29 మేజర్ న్యూస్.అనకాపల్లి జిల్లా ఎస్పి ఆదేశాలు మేరకు పాయకరావుపేట సీ.ఐ పి.అప్పలరాజు ఆధ్వర్యంలో 80 మంది సెంట్రల్ ఫోర్స్ పారా మిలిటరీ సిబ్బందితో పాల్మన్ పేట, రాజానగరం,వెంకటనగరం,రాజయ్యపేట గజపతినగరం, పెంటకోట,రాజవరం,అరట్లకోట పాయకరావుపేట లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు సి.ఐ అప్పలరాజు తెలిపారు.

17వ సూర్య
విజయనగరం

# అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యం కావాలి

## తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగు తమ్ముళ్ల వెల్లడి



**పూసపాటిరేగ, మార్చి 29, మేజర్‌న్యూస్:** పూసపాటిరేగ మండలంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పూసపాటిరేగ ప్రధాన వీధిలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగు తమ్ముళ్లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నేతల విగ్రహాలకు అధికార సిబ్బంది ముసుకులు తొడగగా అందులో భాగంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ముసుగులు తొడిగారు. ముసుగులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దే తెలుగు తమ్ముళ్లు ముసుగులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ జెండాలను పెట్టి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ కొన్ని సమీకరణాలతో దృష్ట్యా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ తరపున ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ ను చంద్రబాబు నాయుడు నిర్ణయించడం జరిగిందని, అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించి, గతంలో తెదేపా కంచుకోటగా ఉన్న పూసపాటిరేగ మండలాన్ని అదే మెజార్టీతో జనసేన పార్టీకి ఓట్లు వేయించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేసి చంద్రబాబుకు కానుక ఇవ్వాలని ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మహంతి శంకర్రావు తెదేపా రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మి నాయుడు టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు విక్రమ్ జగన్నాథం, ఆకిరి ప్రసాద్ రావు, దంతులూరి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాపుల కొరకై యేసు సిలువ మరణం



**సీతంపేట, మార్చి 29, మేజర్‌న్యూస్:** లోకపాపముల కొరకై యేసు సిలువ మరణం పొందారని సీతంపేట విచారణ ఫాదర్ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సంధర్భంగా సీతంపేట విచారణ పరిధిలో ని విశ్వాసులు కంబగూడ లొయోలా సెంటర్ నుంచి గొయిది ఫాతిమామాత పుణ్యక్షేత్రం వరకు సిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. ఈ సంధర్భంగా యేసుక్రీస్తు సిలువ వేసే సమయంలో పడిన పాటులను వివిధ వేషధారణలతో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మఠకన్యలు ఝాన్సీ, సుదీప్త, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ సుస్థిరం

## -పేదలకు అండగా అన్న ఎన్టీఆర్
## -భవిష్యత్తుకు భరోసా చంద్రన్న



**చీపురుపల్లి, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ సుస్థిరంగా ఉంటుందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ టిడిపి ఆవిర్భవించిన 42 సంవత్సరాల్లో తెలుగుజాతి అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు పెట్టారన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ఆలోచనలు చేసారని, మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి, యువత, రైతులు సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ఆయన ఆశయాలు సాధనకు నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. హైదరాబాదును దేశంలో అత్యున్నత నగరంగా, ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా అరాచక పాలనకు చమర గీతం పాడి తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమికి అధికారాన్ని ఇచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా నాగార్జున పార్టీ నాయకులు కేకు కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, మహంతి అప్పలనాయుడు, గవిడి నాగరాజు, శనపతి శ్రీనివాస రావు, దన్నాన సూరపునాయుడు, ఆరతి సాహూ, రౌతు నారాయణ రావు, మీసాల నవీన్, గొర్లె లక్ష్మణరావు, సారిక మోహన్, పనస మణికంఠ, వర్మ, బెవర పురుషోత్తం నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, గదే సన్యాసప్పల నాయుడు, వెంపడాపు లక్ష్మ నాయుడు, సబ్బి సోనియా, మీసాల కాశీ తదితరులు పాల్గొన్నారు.

# బాడంగిలో గుడ్ ఫ్రైడే



**బాడంగి, మార్చి 29, మేజర్‌న్యూస్:** మండలంలోని 25 పంచాయతీల్లో గల వివిధ చర్చిల్లో క్రిస్టియన్లు అంతా శుక్రవారం గుడ్ ఫ్రైడే ను నిర్వహిం చుకున్నారు బాడంగి మెయిన్ రోడ్డు పై వివిధ గ్రామాలకు చెందిన క్రిస్టియన్లు అంతా ఏసుక్రీస్తు పాటలను పాడుకుంటూ వాక్యాలను వినిపిస్తూ ఏసుక్రీస్తు వ్యాసాధారణలో శిలువ మోస్తూ ర్యాలీ నిర్వహించారు మానవులను రక్షించడం కోసం పాపం కోసం మరణం ఏసుక్రీస్తు శిలువపై మరణం పొందారని ఆయన పరిశుద్ధమైన రక్తము మాట్లాడుతుందని జీసస్ మహాత్యానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని సందేశం ఇస్తూ ర్యాలీని నిర్వహించారు.

# తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయనకు పూల మాలతో స్వాగతం

## బేబీ నాయనకు నుదుట కుంకుమ తిలకం దిద్ది, హారతి ఇచ్చిన మహిళలు



**బొబ్బిలి, మార్చి 29, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు వార్డు ప్రజలు పూల మాలతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ మేరకు శుక్రవారం బేబీ నాయనా 29 వ వార్డు లోఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ ప్రజలు, వృద్ధులు, యువత నుంచి బేబీ నాయనా కు అపూర్వ స్వాగతం లభించింది. అడుగు అడుగునా బేబీ నాయనా కు మహిళలు నుదుట కుంకుమ తిలకం దిద్ది, హారతులిచ్చి పూల మాలతో స్వాగతం పలికారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు పడుతున్న ఇబ్బందులు ను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పలువురు బేబీ నాయనా కు తమ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షుంనాయుడు, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి,పార్టీ అధ్యక్షుడు శరత్ కౌన్సిలర్ గెంబలి శ్రీ నివాసరావు, మాజీ ఎంఎం సి అధ్యక్షుడు పువ్వల శ్రీనివాసరావు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 29, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో గల ఆర్.సి.ఎమ్ చర్చ్ లో శుక్రవారం జరుగుతున్న గుడ్ ఫ్రైడే వేడుకలుకు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏసుక్రీస్తు కు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు. ఈయనతో పాటు ఎమ్మెల్యే తనయుడు శంభంగి శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ప్రయిడే వేడుకలు...



**లక్కవరపుకోట, మార్చి 29, మేజర్‌న్యూస్:** మండలం శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడుకలు ఘనంగా నిర్వహించారు క్రైస్తవులకు పవిత్ర మైన అలాగే అంతే బాదా కరమైన రోజూగా ఈ గుడ్ ఫ్రైడే ని పిలుస్తారు ఈ రోజు క్రీస్తు సిలువ వేయబడి చని పోయిన రోజు కనుక ఈ రోజున క్రైస్తవులు ఉపవాస దీక్ష చేయడం తో పాటు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఎల్ కోట ఈ గ్రామానికి చెందిన క్రైస్తవులు సిలువను పట్టుకొని ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ గ్రామం లో ప్రదర్శన నిర్వహించారు మానవుల పాపాలను కడిగివేసేందుకే ఏసు క్రీస్తు తన రక్తాన్ని దార పోసి సిలువ పై మరణాన్ని పొంది మరల మూడవ రోజు సమాధి నుంచి సజీవముగా లేచారు అని ఏసు గొప్ప దేవుడు అంటూ ప్రచారం చేసారు

## గౌతు శిరీషకు మద్దతుగా టి.యన్.యస్.యఫ్. సభ్యులు



**పలాస, మార్చి 29, మేజర్‌న్యూస్:** పలాస నూతన కార్యాలయం లో గౌతు శిరీష కలిసి రాష్ట్రం లో యువత కు అన్ని విధాలా గా అన్యాయం జరిగిందని, ఉపాధి, ఉద్యోగం లేక రోడ్డున పడ్డామని, విద్యార్థులుకు కానీసం ప్రోత్సాహం కు లేదనీ గతంలో టిడిపి హయాంలో విద్యార్థులకు ప్రోత్సాహం తోపాటు ఉద్యోగ, ఉపాధి కల్పించరని. మళ్ళీ రాష్ట్రానికి చంద్రబాబు కావాలని అందరికీ తెలియవచ్చిందని తెలిపారు. గౌతు శిరీష మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే యువత, విద్యార్థులు ముందుకు రావాలని. మీ ఓటుతో మీ భవిష్యత్తు చక్కదిద్ది కోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బి.తారకేశ్వరరావు,బి.ఉదయ్ కిరణ్, యస్.ని రజన్, కిరణ్, పవన్, జగదీష్ , దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీలో చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన తమ్మినేని వాణి సీతారాం



**ఆమదాలవలస, మార్చి 29, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీలోకి మామిడి రమేష్ ఆధ్వర్యంలో పలు ముస్లిం కుటుంబాలు చేరికలు జరిగాయి ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 18 వ వార్డ్ కొత్త వీది కి చెందిన ముస్లిం కులానికి చెందిన 30 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరాయి. తమ్మినేని వాణి సీతారాం కండువా కప్పి వైయస్సార్ పార్టీ లోనికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంకిలిలో వైసిపి ఎన్నికల ప్రచారం

**రేగిడి, మార్చి 29, మేజర్‌న్యూస్:** మండలం సంకిలిలో శుక్రవారం వైసిపి ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్ఏ అభ్యర్థి తలే రాజేష్, ఎంఎల్ సి పాలవలస విక్రాంత్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్ఏ అభ్యర్థి తలే రాజేష్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహన్ రావు, నాయకులు ముయిద శ్రీనివాసరావు ,రాయపురెడ్డి క్రిష్ణ బాబు, మజ్జి శ్రీనివాసరావు, అశోక్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్స్ పట్టివేత

**రేగిడి, మార్చి 29, మేజర్‌న్యూస్:** మండలం చిన్న శిర్లాం గ్రామం లోని కిరాణా షాపు లో 48మద్యం బాటిళ్లను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నిఘా లో భాగంగా ఎస్ ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు చిన్న శిర్లాం లో కిరాణా షాపు లో సోదాలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిల్స్ ను పట్టుకుని సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# జగన్ ప్రభుత్వంలోనే సంక్షేమ విప్లవం

### - ఓట్లు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి
### - ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బడ్డుకొండ వెల్లడి

**పూసపాటిరేగ, మార్చి 29, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర భారత వనిలో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లోని జగన్ ప్రభుత్వం లోనే అది సాధ్యమైందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎమ్మెల్సీ సురేష్ బాబు లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు ఎమ్మెల్యే బడ్డుకొండ పెద్ద పతివాడలో ముందుగా పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ప్రచారాన్ని ప్రారంభించడంతో ప్రజలు అడుగడుగునా హారతుల పెట్టి విజయ తిలకాన్ని దిద్దారు. ఎమ్మెల్యే బడ్డుకొండ ఇంటింటికి వెళ్లి జడ్పీ చైర్మన్గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భ ముగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. మరోసారి తనకు విజయాన్ని కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కళ్యాణి, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు నాయకులు దాడిశెట్టి త్రినాథ రావు, ఎల్లమనాయుడు, పుప్పాల లక్ష్మీనారాయణ, మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలిశెట్టి కష్టం ఫలించింది

### - విజయనగరం ఎంపీ టికెట్ కలిశెట్టికి ఖరార్
### - రణస్థలంలో సంబరాలు జరుపుకున్న అభిమానులు



**రణస్థలం, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తరపున విజయనగరం పార్లమెంటరీ కి ఎంపీ అభ్యర్థిగా కలిసేట్టి అప్ప లనాయుడును ఖరార్ చేసింది. ఎంతవరకు ఎచ్చెర్ల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో కొంత ఉత్కంఠ ఏర్పడింది. ఎచ్చర్ల అసెంబ్లీ స్థానం నుంచి తెలుగు దేశం పార్టీకి ఇద్దరు అభ్యర్థులు టికెట్ గురించి ఆశించారు. వారిలో మాజీ మంత్రి కళా వెంకట్రావు, యువ నాయకుడు పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు ఆశించారు. పొత్తులో భాగమైన బిజెపికి ఎచ్చెర్ నియోజకవర్గం అసెంబ్లీ సీటు ఖరారు చేయుట ముతో తెలుగుదేశం పార్టీలో కొంత అసహనం ఏర్పడింది. గత కొంత కాలంగా ఎచ్చర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో విస్తృ తంగా పాల్గొని నియోజకవర్గ ప్రజలందరికీ చేరువైనటువంటి కలిసేట్టి అప్ప లనాయుడుకి విజయనగరం పార్లమెంటరీ ఎంపీ టికెట్ ఖరారు చేయటంతో తెలుగుదేశం పార్టీలో కొంత ఉత్సాహం నెలకొంది. అలాగే సీనియర్ నాయకులు మాజీమంత్రి కళా వెంకట్రావుకు చీపురుపల్లి అసెంబ్లీ స్థానం ఖరారు చేయటంతో కొంత ఊరట లభించింది. కలిశెట్టి అప్పలనాయుడు కి విజయనగరం పార్లమెంటరీ ఎంపీగా టిక్కెట్ ఖరారు చేయటంతో సొంత మండలమైన రణస్థలంలో సంబరాలు జరుపుకునే వాతావరణం నెలకొంది.

# సీఎం రమేష్ ముద్దు స్థానిక బిజెపి సభ్యులు వద్దు

**రావికమతం, మార్చి 29, మేజర్‌న్యూస్:** రెండు పార్టీల అధ్యక్షులు అర్జాపురం నకు చెందినవారు అయినప్పటికీ సీఎం రమేష్ సభకు వేర్వేరుగా వెళ్లడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గూటాల చిన్న ఇరువురి స్వగ్రామం అర్జాపురం. శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి బిజెపి పార్టీకి చెందిన సీఎం రమేష్ కు స్వాగతం పలికేందుకు ఇద్దరూ మండల అధ్యక్షులు వేర్వేరుగా ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలతో తరలి వెళ్లారు. పొత్తు ధర్మం పార్టీల బాస్ లకే పరిమితమా దిగువ స్థాయి లో ఎవరికీ వారు యమునా తీరనా అన్న అనుమానం కూటమిలోని సాధారణ కార్యకర్తలు కలుగుతుంది.



## సీఎం రమేష్‌కు స్వాగతం పలికేందుకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**రావికమతం, మార్చి 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంటు స్థానానికి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన సీఎం రమేష్ కు స్వాగతం పలికేందుకు మండలానికి చెందిన తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో శుక్రవారం తరలివెళ్ళేరు. మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు ఆధ్వర్యంలో 30 కార్లు లలో 300 మంది క్రియాశీలక కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొండ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థి అయిన సీఎం రమేష్ ను గెలిపించుకునేందుకు టిడిపి వర్గీయులంతా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు. అర్జాపురం సర్పంచ్ మడగల పాల్గొన, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**మాడుగుల, మార్చి 29, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, పార్టీ కార్యదర్శి ఉండూరు దేముడు, క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్, టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, యూనిట్ ఇంచార్జి లెక్కల కాసుబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మరువాడ ఈశ్వరరావు, బూత్ ఇంచార్జిలు పిఎస్ఎన్.రాజు, వడ్డీ రాజుకుమార్, డిల్లి నానాజీ, పల్లెల రామచంద్రమూర్తి, జన్నపల్లి రమేష్ , రాంబాబు, పైడినాయుడు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ గెలుపు కోసం పని చేస్తాం



**మాడుగుల, మార్చి 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపునకు శక్తివంచన లేకుండా కఋషి చేస్తామమని మాడుగుల టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. శుక్రవారం అనకాపల్లిలో ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఘన స్వాగతం పలికిన ర్యాలీలో పైలా ప్రసాద రావు పాల్గన్నారు. అనంతరం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో పైలా పాల్గని ప్రసంగించారు. అభ్యర్థి సీఎం రమేష్ తో ఉన్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృ ద్ధి జరగాలంటే రమేష్ వంటి అనుభవం వ్యక్తి అవసరమని పైలా చెప్పారు.

## 30న విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గొలుగొండ, మార్చి 29, మేజర్‌న్యూస్:** 33/11 కేవీ బలిఘట్టం సబ్ స్టేషన్‌లో గల ఏటిగైరంపేట ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం డివిజనల్ ఇంజనీర్ విడివి. రామకృష్ణ శుక్రవారం తెలిపారు. లైన్, సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపధ్యంలో చీడిగుమ్మల, అయ్యన్నపాలెం, గుండుపాల, గొలుగొండ, పప్పుశెట్టిపాలెం, యర్రవరం, జోగుంపేట, చిన్నయ్యపాలెం, శ్రీరాంపురం, కొత్తమల్లంపేట, చోద్యం, కేడిపేట గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



**మాకవరపాలెం, మార్చి 29, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం లోని జీ.కోడూరు నుంచి పలువురు మంది వైసీపీలో చేరారు. గ్రామానికి చెందిన నగిశెట్టి అప్పారావు ఆధ్వర్యంలో 20 మంది టిడిపి నుంచి మాకవ రపాలెం మండల వైసీపీ నేతల సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, బడ్డెటి రమణ, వెలగా రమణ, పిల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రెండు గడ్డివాములు దగ్ధం

**బాడంగి, మార్చి 29, మేజర్‌న్యూస్:** మండలంలోని కోటిపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారుగా ఒంటిగంట సమయంలో ఎం అప్పలనాయుడు, గౌరి నాయుడులకు చెందిన రెండు గడ్డివాములు అగ్నికి దగ్ధమయ్యాయి ఇంటి సర్వీసు వైరు అగ్నికి ఆహుతి అయింది సకాలంలో అగ్నిమాపకధికారి రామినాయుడు మరియు సిబ్బంది అగ్నిమా పక శకటం తో సంఘటన స్థలమునకు చేరుకొని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పిందని పలువురు గ్రామస్తులు తెలిపారు సుమారుగా 60 వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి విలేకరులకు తెలిపారు.

## మానవాళికి సిలువపై క్రీస్తువిధేయతా సందేశం

**బొబ్బిలి, మార్చి 29, మేజర్‌న్యూస్:** సకల మానవుల పాప ప్రక్షాళన నిమిత్తం సిలువపై మరణించిన క్రీస్తు ప్రభువు ఆ సిలువమీదనుంచే విధేయతా సత్య సందేశాన్ని సమస్త మానవాళికి చాటి చెప్పిన రోజే లిమంచి శుక్రువారమనిలి సైంట్ ఆంఢ్రూస్ లూధరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ పి జాన్ విక్టర్ సందేశాన్ని ఇచ్చారు. శుక్రవారం స్థానిక మహారాణి పేటలో గల సైంట్ ఆంఢ్రూస్ లూధరన్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే (క్రీస్తు సిలువపై మరణించిన రోజు)ను చర్చ్ ఏ యి ఎల్ సి డెలిగేట్ జె సి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘ సభ్యులు , విశ్వాసులు ఉపవసాలతో క్రీస్తు మరణ సంఘటలను స్మరణకు తెచ్చుకొంటు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ను నిర్వహించారు. పాస్టర్ జాన్ విక్టర్ సందేశాన్నిస్తూ సమస్త మానవాళి పాప విమోచనకు క్రీస్తు ప్రభువు సిలువ పై మాట్లాడిన మాటల్లో క్షమా గుణం, ప్రేమ, బాధ్యత, రక్షణ , విమోచన, ఉన్నాయని వాటిని మానవులు అనుసరంచాలని కోరారు.క్రీస్తు ప్రభువు సిలువుపై పలికిన ఏడు



సందేశాలను డెలిగేట్ జె సి రాజు, రమణ మాస్టర్, పి రాజు లు విశ్వాసులకు బోధించారు. సంఘ సభ్యులు ,విశ్వాసులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జెండా కార్యక్రమంలో పాల్గొన్న బేబినాయన

### ఘనంగా దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బొబ్బిలి, మార్చి 29, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సృష్టికర్త స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికి 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో బొబ్బిలి తెలుగుదేశం పార్టీ హెడ్ క్వార్టర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి కి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ తెంటు. లక్ష్మునాయుడు, జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీ గిరడ.అప్పలస్వామి, బొబ్బిలి పట్టణ, మండల



తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల కుటుంబ సభ్యులందరూ పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### : ఆర్డీవో సాయిశ్రీ
### - విజయవంతంగా 2కె రన్‌లో పాల్గొన్న అధికారులు, యువత

**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా తమ ఓటు వినియోగించుకునేలా యువతను చైతన్య పరచాలని సంబంధించిన అధికారులు సిబ్బంది ని ఆర్డీవో సాయిశ్రీ కోరారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి రాజా కళాశాల క్రీడా ప్రాంగణంలో స్వీప్ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వుంది శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా 18 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల రోజును సెలవు గా భావించి ఇంటి దగ్గర ఉండకూడదని తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మద్యం, అక్రమం గా డబ్బులు పంపిణీ తదితర వాటిపై తమకు సమాచారం అందించాలని తెలిపారు తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సాయిశ్రీ



తెలిపారు.బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి,తహశీల్దార్ త్రినాధ నాయుడు, ఎంపిడిఓ పి. రవికుమార్, డిటి రెడ్డి సాయికృష్ణ, సిఐ నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రతినిధులు జేసీ రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే పదవులు.. లాభీయింగ్‌తో కాదు

### పార్టీలో వుంటా పదవులకు రాజీనామా చేస్తున్నా: కిమిడి

చీపురుపల్లి మార్చి 29 మేజర్ న్యూస్: పార్టీ కోసం కష్టపడి పనిచెయ్యడం మాత్రమే తనకు తెలుసునని లాభీ ఇంగులు చేతకావని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. తన పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కానీ పార్టీలో కొనసాగుతూ భవిష్యత్ కార్యాచరణను రెండు రోజుల్లో ప్రకటిస్తానని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గంలో శాసనసభ స్థానాన్ని ఆశించిన నాగార్జునకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మొండి చెయ్యి చూపిస్తు పార్టీ సీనియర్ నాయకుడు కిమిడి కళా వెంకట్రావు కు కేటాయించడంతో టీడీపీ శ్రేణులు, నాగార్జున అభిమానులు చీపురుపల్లిలో శుక్రవారం అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పార్టీ బ్యానర్లు, ప్రచార కరపత్రాలను చింపి తగులబెట్టి మూడు రోడ్ల జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. టీడీపీ డౌన్ డౌన్, చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సపోర్ట్ చేసే అవకాశం ఉందా అని నాగార్జునకు విలేకరుల అడగగా తనకు కాకుండా ఎవరికి ఇచ్చినా సపోర్ట్ చెయ్యడం జరగదన్నారు. కేవలం తన వ్యక్తిగత జీవితం



విషయంలో ఉన్న సమస్యలు కారణంగానే పార్టీ టిక్కెట్ ఇవ్వలేదనే విషయంలో కూడా నాగార్జున వివరణ ఇచ్చారు. సమావేశంలో నాలుగు మండలాల పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, సారేపాక సురేష్, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, సబ్బీ సోనియా, ఆరతి సాహు, రమణ, సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డొంకిన వలస వీర సాగరం గజరాయన వలసలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్



బాడంగి, మార్చి 29, మేజర్‌న్యూస్: మండలంలోని డొంకిన వలస, వీర సాగరం, గజరాయనవలస గ్రామాలలో బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు బాడంగి ఎస్సై ఆర్ జయంతి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మూడు గ్రామాల ప్రజలతో మమేకమై, గ్రామసభలు నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా జరగటానికి ప్రజలంతా పోలీసు లకు అధికారులకు సహకరించాలని ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని, ప్రలోభాలకు లొంగొద్దని, ప్రజలకు అవసరమైన రక్షణ కల్పిస్తామని భరోసా కల్పించి, ప్రజల్లో స్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపారు. ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు మీరంత తా పోలీసులకు సహకరించాలని, ఎన్నికల నిబంధనలను, ప్రవర్తన నియ మావళి ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని వారు హెచ్చరించారు కేంద్ర బలగాలు బాడంగి పోలీసులు కలసి మూడు గ్రామాల్లో గల వీధులను సందర్శించి ప్రజల్లో ధైర్యాన్ని నింపి గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం అని వారు భరోసా ఇచ్చారు.

## చంద్రబాబు సీఎం అయితే యువతకి ఉపాధి



రామభద్రపురం, మార్చి 29, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రియ ఎన్నికలు మహాకూటమి అధికారం రావడానికి ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు అన్నారు మండల పరిధిలో భూసయవలస ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునయడ యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు రాష్ట్రంలో ఉన్నా వైసీ ప్రభుత్వం యువతకు నిర్వీర్యం చేసిందని ఉద్యోగ అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రానికి కంపెనీలు తెప్పించంలో పారిశ్రామిక అభివృద్ధిలో చంద్రబాబు మించిన నాయకుడు లేరని అన్నారు గత ఎన్నికల్లో ప్రతి ఎట జాబ్ క్యాలడరు విడుదల చేస్తామని విద్యావం తులను మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం దక్కుతుందని ఆయన అన్నారు ఇప్పటికే లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి తరంలో ఏముకులు టిడిపి బిజెపి జనసేనకు మద్దతు తెలపాలని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో విజయన్న టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కలిసి టపాలనాయుడు బొబ్బిలి టిడిపి అభ్యర్థి బేబీ నాయన అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దేవర పైడినాయుడు పాల్గొన్నారు.

## వైసీపీ వస్తే సంక్షేమ పథకాలు యధాతథం: ఎంపీ



చీపురుపల్లి, మార్చి 29, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తేనే సంక్షేమ పథకాలు కొన సాగుతాయని విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని 2వ ఎంపీటీసీ ప్రాదేశిక పరిధిలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసనాయుడు నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ సారధి సీఎం జగన్ ను ప్రజలు అందరూ ఆశీర్వదించాలన్నారు. గత టిడిపి పాలనకు ఇప్పటి వైఎస్ఆర్ పార్టీ పాలనకు మధ్య తేడా గుర్తించాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో అవినీతిరహిత, వివక్ష లేని ప్రజా రంజక సంక్షేమ పాలన అందించామని, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో విజయనగరం ఎంపీ అభ్యర్థిగా తనను, చీపురుపల్లి శాసనసభ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీట సీ వలిరెడ్డి శిరీష, వైస్సార్సిపి మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, పట్టణ అధ్యక్షుడు రాజారావు, యువనాయకుడు బెల్లాన వంశీకృ ష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ముళ్ళు పైడి రాజు, మహంతి ఉమా, అప్పికొండ ఆదిబాబు, కుప్ప రాంబాయి, బుంగ కనకేశ్వరరావు, అలిగి శ్రీను, అద్దురి కృష్ణ, ప్రభాత్ కుమార్, జిల్లెల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శిరీషకు శ్రీశయన సంఘ నాయకుల అభినందనలు



పలాస, మార్చి 29, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గ బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించబడిన, పలాస టిడిపి ఇన్చార్జ్ గౌతు శిరీష కు జిల్లా రాష్ట్ర కేంద్ర శ్రీశయన సంక్షేమ సంఘం ప్రతినిధులు నాయకులు పలాస క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలాస నియోజకవర్గానికి కాబోయే శాసన సభ్యురాలుగాఎన్నుకునేందుకు తమ మద్దతును తెలియజేసిన కేంద్ర రాష్ట్ర జిల్లా శ్రీశైన సంఘ సభ్యులు నాయకులు వంగా మహేష్ దేవ్, మండల మన్మధరావు, గూరు జగదీష్ (అబ్బు), దండాశి జ్యోతి భాస్కర్, బంటుపల్లి కోటేశ్వరరావు, జాక శ్యామ సుందర్, సొంగల ఈశ్వరరావు, జాక రాజు, తియ్యాన హరికృష్ణ, బలగ శివప్రసాద్, తామరపల్లి ఉమామహేశ్వరరావు, ఇర్రి అచ్చన్న, వంజుల రామరాజు, రాయపల్లి భాస్కరరావు, లొట్టి సూరిబాబు, పైల ఉమామహే శ్వరరావు, బొమ్మాల గిరిబాబు బంటుపల్లి మహేంద్ర, మొదలగు వారు గౌతు శిరీషను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



సంతబొమ్మాళి, మార్చి 29, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రమైన సంతబొమ్మాళి లో శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 సంవత్సరాలు అయిందని వారి సందర్భంగా తెలియజేశారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ చేపట్టిన ప్రభుత్వ పథకాలు పేదలకు అందించే విధానాలను తెలియజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రీ విష్ణుమూర్తి ధూపాను రమణారెడ్డి కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, చల్లా జగ్గారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు, కూచెట్టి భాను ప్రకాష్, శవ్వాన ప్రసాదరావు, బెండి అరుణ్ కుమార్, చింతాడ భీమారావు పిట్ట రాజులు ప్రగడ గోపాల్, బాలరాజు, కోర్రాయి అప్పన్న, శ్రీరంగం యర్రయ్య, కొండాల కొండయ్య తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 250 లీటర్ల బెల్లం వూట ధ్వంసం చేసిన ఎల్ కోట పోలీస్‌లు



లక్కవరపుకోట, మార్చి )మండలం లోని రేగ పంచాయతీ శివారు నీలఖంఠ పురం గ్రామ సరిహద్దుల్లో నాటు సారా తయారీ కోసం సిద్ధం చేసిన బెల్లం వూట సుమారు 250 లీటర్లను ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు అధ్వర్యం లో దాడి చేసి ధ్వాంసం చేసారు ముందస్తు సమాచారం తో పోలీస్ లు ఈ దాడి చేసినట్లు తెలిపారు ఈ దాడి లో ఎవరు పట్టుబ డలేదని దొరికితే కేసులు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు నాటు సారా తయారీ చట్టరీత్య నేరము అని దీని తయారీ లో యూరియా ఇతర రసాయనాలు వాడటం వలన ఆరోగ్యం దెబ్బతిని మరణాలు సంభవిస్తాయని సారాను తాగవద్దని మందుబాబులకు సూచించారు సారా తయారు చేసేవారి పై నిరంతరం నిఘా ఉంచామని ఎస్ ఐ తెలిపారు ఎంత సూచించినా హెచ్చరించిన ఈ పరిసర ప్రాంతాలలోనే సారా తయారు చేయడం ఆగడం లేదని దీని పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు ఈ దాడి లో కానిస్టేబుల్ పాపారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సస్పెండ్ చేయనక్కర్లే మేమే రిజైన్ చేస్తాం



సంతబొమ్మాళి, మార్చి 29, మేజర్‌న్యూస్: మండల కేంద్రం సంతబొమ్మాళి, బోరుభద్ర పంచాయతీలలో వాలంటీర్లు ఎన్నికలు ప్రచారంలో పాల్గొన్నారని టెక్కలి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరపు అచ్చం నాయుడు సి విజిల్ కు ఫిర్యాదు చేశారు.విషయం తెలుసుకున్న సదురు వాలంటీర్లు సస్పెండ్ చేయనక్కర్లే తామే రిజైన్ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత వాతావరణం కలిగించండి



తెర్లాం, మార్చి 29, మేజర్‌న్యూస్: మే నెల లో జరుగు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల లో ప్రశాంత వాతావరణం కలిగించాలని ఎస్. ఐ. రమేష్ పిలుపు నిచ్చారు. శుక్ర వారం రాత్రి పెరు మాలి డి.గద బ వలస గ్రామాల్లో ప్రజలతో మమేక మై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ అధికారి ఆదేనుసారం గ్రామాల్లో ఎన్నికల నియమావళి నిబంధనలు తు. చ తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. ప్రజలు ఎన్నికలు ముగిసిన వరకు గ్రామాలు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. మీ ఓటు స్వేచ్ఛగా నిర్భయంగా వేసేందుకు జిల్లా ఎస్.పి వారి ఆదేనుసారం ఇలా అవగాహన కల్పించాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఏ.ఎస్. ఐ మల్లీశ్వర రావు హెచ్.సి.రాజు పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే సంక్షేమ పాలన సాధ్యం

**ఉత్తరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు**



విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ : ప్రజల సహకారంతోనే సంక్షేమ పాలన సాధ్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 55వార్డు పరిధి జోగారావు నగర్, ఎర్రబెల్లి వారివీధి, తిక్కవారనిపాలెం తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళతో కలిసి శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఆయా ప్రాంత ప్రజలతో కొంతసేపు మాట్లాడారు ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచారన్నారు.మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాయుడు శ్రీను, వార్డు నాయకులు రత్నాకర్, దుప్పల పూడి శ్రీను,గంగ మహేష్, ఎడ్ల సిద్ధార్థ, వైవీయన్ రాజు, సొండి సురేష్, ఎస్. రెడ్డి, జామిదాస్, పోలా రాజు, జోగి సతీష్, కరుణా, లక్ష్మి, యువజన విభాగం అంబటి శైలేష్, ఏం.సునీల్, సమ్మెట్ల వెంకటేష్, భోగవల్లి గోవిందు, సురెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాసుపల్లికి జననీరాజనాలు

**- అడుగడుగునా హారతులిచ్చిన మహిళలు**

**- 35 వార్డు కల్లుపాకలు ప్రాంతంలో కొనసాగిన ఎన్నికల ప్రచారం**

విశాఖపట్నం, మార్చి 29 మేజర్న్యూస్:దక్షిణ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి గణేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో జననీరాజనాలు పడుతున్నారు. 35వ వార్డు వైసిపి అధ్యక్షులు అలుపున కనకారెడ్డి, ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మూడవ రోజైన శుక్రవారం దక్షిణ శాసనసభ్యుడు అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచార యాత్ర కొనసాగింది. ప్రత్యేక అతిథిగా దక్షిణ ఎన్నికల వైసీపీ పరిశీలకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ వాసుపల్లి తో కలిసి ప్రచారం చేశారు. కల్లుపాకలు ప్రాంతం గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరించి విలువైన ఓటును ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. స్థానికులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. దక్షిణంలో జగనన్న అందించిన పిలుపు వాసుపల్లి గెలుపు అంటూ జేజేలు పలికారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ దక్షిణంలో వాసుపల్లి గణేష్ కుమార్ గెలుపు కోసం ఒకే కుటుంబంలా కష్టపడతామన్నారు. ప్రచారంలో ప్రజల పలకరింపు చూస్తేనే కచ్చితంగా గెలుస్తామన్న నమ్మకాన్ని



కలిగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలైన సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈరోజు ఓటు ప్రజల దగ్గరికి వెళ్లి ధైర్యంగా అడిగే హక్కు కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గాలమ్మ ఆశీస్సులతో మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రి సీఎంగా ఉంటారని అన్నారు. మాజీ కార్పొరేటర్ గరికిన గౌరీ మాట్లాడుతూ కల్లుపాకల ప్రచారంలో వార్ వన్ సైడ్ లా ప్రజల ఆదరిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, 35వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 89వ వార్డులో వైసీపీలోకి వలసల జోరు

**టీడీపీ, జనసేన నుంచి పలువురు వైసీపీలో చేరిక**

**పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన ఆడారి ఆనంద్**




విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ :విశాఖ పశ్చిమ నియోజకవర్గం, 89వ వార్డు పరిధిలో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వైఎస్ఆర్సిపిలో చేరారు. మర్రిపాలెం వుడా లేఔట్ లో వున్న పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ వారిని పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ప్రజలకు అందజేస్తున్న జగనన్న పాలనకు ఆకర్షితులమై... విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు ఆడారి ఆనంద్ కుమార్ కి రానున్న ఎన్నికల్లో మా వంతు సాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకుం టామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైయస్సా ర్సీపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్, పశ్చిమ నియోజకవర్గం కో పరిశీల కులు పేడాడ రమణ కుమారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరీ పంచాయతనలో ఘనంగా 190వ ఉంజల్ సేవ.



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరులకు 190వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి తదితర వేద పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కర్రి వీర వెంకట సత్యనారాయణ(సతీష్) మోహన్ లక్ష్మీ లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని, పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దక్షిణంలో దూసుకుపోతున్న వంశీ కృష్ణ శ్రీనివాస్"



విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ :స్థానిక 39వ వార్డు కోటవీధి, సోల్జియర్ పేట , పాత పోస్టాఫీసు ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన, భాజపా (ఉమ్మడి) అభ్యర్థి వంశీ కృష్ణ శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆ ఏరియాల్లో ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. మన పరిస్థితులు మారాలంటే సైకో ప్రభుత్వం పోవాలని వంశీ అన్నారు. ఆ ఏరియా ప్రజలు వంశీ కృష్ణకి బ్రహ్మరధంపట్టారు, అడుగుడుగునా హారతులు పట్టారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు, ఈ ప్రచారంలో కోటవీధికి చెందిన లడ్డూ భాయ్ , ఇతర ముస్లిం నాయకులు , 39వా వార్డు జనసేన వార్డు అధ్య క్షులు తాతారావు , టీడీపీ వార్డు అధ్య క్షులు దనేష్, బీజేపీ వార్డు అధ్యక్షులు రాజు, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు , అత్తిలి శంకరరావు, రాంకుమార్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు శివప్రసాద్ రెడ్డి, జికే, టీడీపీ నాయకులు పొడుగు కుమార్, త్రినాధ్, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బూడిని కలిసిన మలసాల



అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్: అనకాపల్లి వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థిగా నియమితులైన బూడి ముత్యాల నాయుడుని అనకాపల్లి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ శుక్రవారం కలిసి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు

## లంకెలపాలెం జంక్షన్ లో రోడ్డు ప్రమాదం

**-9 మందికి గాయాలు - ప్రమాదంలో దెబ్బ తిన్న వాహనాలు**

**పరవాడ, మార్చి 29,మేజర్ న్యూస్:**నాలుగు రోడ్లు కూడలిలో సిగ్నల్ వద్ద అగి వున్న వాహనాలను ఢీ కొన్న లారీ. ఈ సంఘటన శుక్రవారం లంకెలపాలెంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంపై స్థానికులు చెబుతున్న వివరాలు ప్రకారం బొగ్గు లోడుతో విశాఖ నుండి అనకాపల్లి వైపు వెళుతున్న లారీ బ్రేక్ లు పనిచేయక పోవడం తో సిగ్నల్ వద్ద వున్న వాహనాలను బలం గా ఢీ కొనడంతో 2 కార్లు, ఒక ట్రాక్టర్, ఒక ద్విచక్ర వాహనం ధ్వంశం అయ్యాయని అన్నారు. ఈ ప్రమాదంలో 9మందికి గాయాలయ్యాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వివరాలు తెలిపిన వెంటనే స్థానిక పోలీసులు అక్కడ చేరుకుని ప్రమాదంలో గాయపడిన



క్షతగాత్రులను హాస్పిటల్స్ కు తరలించారు. ప్రమాద ప్రదేశం నుండి వాహనాలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**చిన్నాపురం చెక్ పోస్టు పోలీసుల**

## తనిఖీలలో మూడు లక్షలు లభ్యం.

పద్మనాభం, మార్చి29,మేజర్ న్యూస్: మండలంలో చిన్నాపురం జళక్షనులో సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఏర్పాటు చేసిన పోలీసుల తనిఖీలలో శుక్రవారం మూడు లక్షల రూపాయలు లభ్యమైనట్లు సి.ఐ.శ్రీదర్ చెప్పారు.అయితే గత రెండు రోజుల నుండి జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలను ఎస్.ఎస్.టి,ఎఫ్.ఎస్.టి.బృందాలు ముమ్మరం చేసాయి. అయితే బాందేవుపురం నుండి విజయనగరం వ్యానులో మూడు లక్షల రూపాయలను తీసికెలుతుండగా పోలీసుల తనిఖీలలో పట్టుబడినట్లు సి.ఐ.చెప్పారు. ఈ నగదును తనిఖీ అధికారి ప్రభాకర్ పద్మనాభం పోలీసు స్టేషనుకు అప్పగించారు. అయితే ఈనగదుకు సంబంధించిన బిల్లులను వ్యానులో ఉన్న వారు చూపించలేదని ఆయన చెప్పారు.

